
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 25, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు



సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త. యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నా శుభా కాంక్షలు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందాం. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దాం అని సీఎం చంద్రబాబు నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తరిగిపోతున్నారు... తస్మాత్ జాగ్రత్త!

## కామెంట్



(మార్తి సుబ్రహ్మణ్యం)

**'నీ మిత్రులెవరో చెప్పు. నువ్వు ఎలాంటివాడివో నేను చెబుతా'నంటాడు ఓ మేధావి అవతలివ్యక్తితో. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏడాదిపాలన చూసిన తర్వాత, మీడియాను ఫాలో అయ్యేవర్గాలకు, మేధావులు, విద్యావంతులకు వచ్చే ప్రశ్న కూడా ఇలాంటిదే. రేవంత్ రెక్కల కష్టంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై, సామాన్య-మధ్య తరగతి ప్రజలు ఎన్నికల ముందు పెట్టుకున్న ఆశలు వేగంగా ఆవిరవడం ఆందోళకరం.**

**దానికి కారణం రేవంత్‌రెడ్డి పూర్వాశ్రమంలో ఏనాడూ పాలనలో భాగస్వామి కాదు. అలాగని ఆయన పక్కన నిత్యం ఫొటోల్లో కనిపించే వారు, అంతకంటే అనుభవం ఉన్నవారు కాదు. ఇంకా రేవంత్‌కయినా.. స్థానిక సంస్థల ప్రతినిధి నుంచి, చట్టసభల పార్లమెంటు ప్రజాప్రతినిధి వరకూ వివిధ స్థాయిలో పనిచేసిన అనుభవం ఉంది. మరి జగన్‌రెడ్డి, కేజ్రీవాల్ అండ్ అదర్స్ కూడా.. ఎలాంటి అనుభవం లేకపోయినా సీఎంలయ్యారు కదా? అని ప్రశ్నించవచ్చు.**

వారి కథ, నేపథ్యం వేరు. వారివి ప్రాంతీయపార్టీలు. రాజు-భటులూ వారే. కేజ్రీవాల్‌కు అధికారిగా ప్రభుత్వంలో పనిచేసిన అనుభవం ఉంది. ఇక జగన్‌రెడ్డిది రాజకీయ వారసత్వం. వారి వద్ద రాజకీయాలలో అనుభవం గడించిన వారున్నారు. వైఎస్‌కు కెవిపి ఒక తిరుగులేని ఆస్తి. లెక్కకుమించిన సీనియర్ నాయకులు కుడి ఎడమ ఉండనే ఉన్నారు.

మరి రేవంత్‌రెడ్డి దగ్గర అలా చెప్పుకునేందుకు, కష్టాల నుంచి గట్టెక్కించే బృహస్పతులు ఇప్పటిదాకా ఎవరున్నారు? సలహాదారుగా నియమితులైన వేం నరేందర్‌రెడ్డి రాజకీయ అనుభవం, స్థాయి ఏమిటో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఆయన కోసమే ఓటుకునోటు కేసులో రేవంత్ జైలుకు వెళ్లినందున, ఆ 'సానుభూతి కోటా'లోనే సలహాదారు పదవి దక్కించన్నది నిష్ఠుర నిజం. ఆయన టీడీపీలో ఎమ్మెల్యేగా చేసినప్పుడు, కనీసం తన జిల్లాను కూడా ప్రభావితం చేసిన నేత కూడా కాదు. ఇదే కేసులో మరో సహచరుడైన ఉదయసింహకు, ఎలాంటి పూర్వానుభవం లేకున్నా, ఢిల్లీలో పదవి దక్కిందంటే అది కూడా సానుభూతి కోటాలోనే అన్నది నిర్వివాదం. అంటే ఇవన్నీ ప్రతిభ కోటాతో కాకుండా రేవంత్ వ్యక్తిగత కోటా కింద దక్కిన పదవులే. సీనియర్ నేత కేకే ఉన్నప్పటికీ ఆయన సలహాలు, అనుభవం ఎంతవరకూ వాడుకుంటున్నారో తెలియదు.

ఇక ప్రతిరోజూ రేవంత్‌చుట్టూ కనిపించే ఒకరిద్దరి స్థాయి ఏమిటన్నది బహిరంగ రహస్యమే. ఇవన్నీ ఇప్పుడు ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే.. వారి మేధస్సు రేవంత్ పాలనకు ఏమాత్రం సహకరించడం లేదని, వారి ఎంపికలో మెరిట్ లేదని చెప్పడానికే. నిజానికిది పార్టీ వర్గాల్లో బహిరంగంగా జరుగుతున్న చర్చనే. అందుకే రేవంత్ నిర్ణయాలు ప్రజలను మెప్పించకపోగా, వ్యతిరేక పోగయ్యేందుకు కారణమవుతున్నాయన్నది కాంగ్రెస్‌లో జరుగుతున్న ఒక చర్చ.

కాకపోతే.. మునుపటి మాదిరిగా కాంగ్రెస్‌లో నోరుపారేసుకున్న సీనియర్లు, ఇప్పుడు క్రమశిక్షణలో ఉన్నారు. అది కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకూ అద్భుతమే. వైఎస్, రోశయ్య లాంటి ప్రముఖులకే తలనొప్పి సృష్టించిన వారిని, మౌనంగా ఉంచడం రేవంత్‌కే చెల్లింది. ఈ రకంగా కాంగ్రెస్‌ను క్రమశిక్షణలో పెట్టిన ఒక్క సీఎం కూడా చరిత్రలో కనిపించరు. ఆ ఘనత యువనేత రేవంత్‌కే దక్కడమే విశేషం. కారణం.. మంత్రుల శాఖల్లో జోక్యం చేసుకోకపోవడమేనంటున్నారు.



ఇటీవల నిర్వహించిన దివంగత మాజీ సీఎం రోశయ్య సంస్మరణ సభలో, "ఇప్పుడు రోశయ్య లాంటి సహచరులు లేకపోవడం పెద్ద లోటు" అని స్వయంగా రేవంత్‌రెడ్డి, తన మనసులో మాట బయటపెట్టడాన్ని విస్మరించకూడదు. బహుశా తన వద్ద రోశయ్య లాంటి తిమ్మరసు లాంటి సమర్థులు లేరన్న ఆవేదన, ఆయన కవి హృదయంగా అర్థమవుతుంది.

రేవంత్ సమర్థుడైన నేత. మాటలమరాఠా. తెలంగాణలోని ఇద్దరు ముగ్గురు క్రౌడ్‌పుల్లర్లలో ఒకరు. ఆయనకు సొంత చరిష్మా, యంత్రాంగం ఉంది. సుదీర్ఘకాలం టీడీపీలో స్వేచ్ఛ 'తీసుకుని'.. సుదీర్ఘకాలం పనిచేసిన రేవంత్ ప్రతిభాపాటవాలు, అప్పట్లో ఆయనతో సాన్నిహిత్యంగా వ్యవహరించిన మా లాంటి జర్నలిస్టులకు తెలిసిందే. డిమాండ్-సప్లయ్ సూత్రం ప్రకారం పనిచేసే రేవంత్..ఏనాటికైనా ఉన్నత స్థానానికి చేరుకుంటారని, అప్పుడే చాలామంది అంచనా వేసేవారు.


ఇవన్నీ నిజమే. కానీ పార్టీ మారి వచ్చిన ఆయనకు, కాంగ్రెస్‌లో తనకంటూ సొంత బలం లేదు. ఎందుకంటే రేవంత్ 'పుట్టు కాంగ్రెస్‌వాది' కాదు. పీసీసీ చీఫ్ మహేష్, మంత్రి పొన్నం మాదిరిగా పార్టీ ఆర్గనైజేషన్‌లో అనుభవం ఉన్న నేత కాదు. వారంతా పుట్టు కాంగ్రెస్ నేతలు.

**ఇప్పుడు మంత్రివర్గంలో ఉన్న సీనియర్లంతా 'పుట్టు కాంగ్రెస్' నేతలే.**

అలాంటి పార్టీలో.. సీఎం రేసులో ఉన్నవారందరనీ, తన మేధస్సు-చాకచక్యంతో వెనక్కినెట్టి ఆ పదవి సాధించినప్పటికీ, రేవంతుది ఇప్పటికీ అభద్రతాభావమేనన్నది సీనియర్ల ఉవాచ. సీనియర్ మంత్రులను శాసించలేని మొహమాటం. ఒక సీఎంగా వారి శాఖల్లో నేరుగా జోక్యం చేసుకోలేని ఇరకాటం. కాకపోతే సీఎం కావాలన్న తన జీవితలక్ష్యం నెరవేరింది కాబట్టి, కాంగ్రెస్ భాషలో చెప్పాలంటే.. ఇక ఇప్పటినుంచి ఆయనకు, మిగిలిన కాలం బోనస్ కిందే లెక్క.

ఈ కారణంగానే సీనియర్ మంత్రులెవరూ 'ఇది రేవంత్ ప్రభుత్వం సాధించిన విజయం'గా చెప్పరు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయం, రాహుల్ ఆదేశాలతో అమలుచేస్తున్నామనే చెబుతారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు, 21 వేల కోట్ల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, మిగతా.. 10లో

## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు



**న్యూఢిల్లీ, మహానాడు:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఏపీ నేత, మాజీ ఎంపీ కంభంపాటి హరిబాబును పార్టీ అధిష్ఠానం మరో సముచిత స్థానంతో గౌరవిం చింది. పార్టీ కోసం ఆయన చేసిన సేవలకు మరోసారి గవర్నర్ పదవిని కట్టబెట్టింది. ఒడిశా గవర్నర్‌గా హరిబాబు నియమించినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చింది. ఇప్పటి వరకు హరిబాబు మిజోరం గవర్నర్‌గా పనిచేశారు.



పాపం పండింది సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు

2లో



అటల్ జీ ఆలోచించారు.. మోదీ ఆచరిస్తున్నారు

3లో



చట్టం వినియోగానికి సాంకేతిక పరిజ్ఞానం జోడించాల్సి ఉంది

4లో



భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలేవా?

7లో



## నేడు ఎన్డీయే కూటమి నేతల కీలక భేటీ

- ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు

**అమరావతి, మహానాడు:** అధికార ఎన్డీయే కూటమి భాగస్వామ్యపక్షాలు నేడు బుధవారం ఢిల్లీలో భేటీ కానున్నాయి. దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకల నేపథ్యంలో ఎన్డీయే నేతలు ఆయనకు ఘనంగా నివాళు లర్పించనున్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ(బీజేపీ) జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డ నివాసంలో సాయంత్రం నాలుగు గంటలకు భేటీ కానున్నట్టు సమాచారం. దేశంలో తాజా రాజకీయ మిగతా.. 2లో

## ఏపీ ఫైబర్ నెట్‌లో 410 మంది ఉద్యోగుల తొలగింపు

- ఏపీ ఫైబర్ నెట్‌లో అక్రమాలపై ఉక్కుపాదం
- వందల సంఖ్యలో అక్రమ నియామకాలు
- అనధికారికంగా కొనసాగుతున్న 410 మంది ఉద్యోగుల తొలగింపు
- గత ప్రభుత్వంలో నేతల సిఫార్సులతో 5 ఏళ్లలో అడ్డగోలు నియామకాలు
- ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ జీవీ రెడ్డి

**విజయవాడ, మహానాడు:** ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థలో అవసరం లేకున్నా ఎక్కువ మంది ఉద్యోగులను గత ప్రభుత్వం నియమించిందని అలాంటి వారు 410 మందిని విధుల నుంచి తొలగిస్తున్నామని, ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ మిగతా.. 2లో





## మహిళలను ఇంటికి పరిమితం చేయడం మారాలి

- చదువుకున్న మహిళలు గృహిణిలుగా ఇళ్లలో మిగిలిపోకూడదు
- వర్క్‌ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు ఉపాధి మార్గాలు
- కో-వర్కింగ్ స్పేస్, వర్క్‌ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం
- వారికి అవకాశాలు కల్పించాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష చేశారు. కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని... అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం అన్నారు. చదువుకున్న మహిళలు గృహిణిలుగా మిగిలిపోకూడదు, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని... వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే... ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల మిగతా.. 2లో

## దిక్కుతోచని స్థితిలో అన్నదాత!

- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆందోళన

**విజయవాడ, మహానాడు:** రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందక.. చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరి కొందరు ఇతర రంగాలవైపు మిగతా.. 2లో



2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 25, డిసెంబర్ 2024

## రేవంత్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు



**హైదరాబాద్:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోందన్నారు.

ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఏసు ప్రభువు బోధనలను అనుసరించి అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. రాష్ట్రమంతటా క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# రేవంత్ రెడ్డి గారూ... ఏపీ వాళ్లు తెలంగాణలో ఉండాలంటే వీసా తీసుకోవాలా?

- ఇదేనా మీ కాంగ్రెస్ సంస్కృతి?
- తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఫైర్



**విజయవాడ,**

"నువ్వు ఆంధ్రోడివి. ఆంధ్రోడిలానే ఉండు ఇక్కడ. బతకడానికి వచ్చావు. నేను రూలింగ్ పార్టీ ఎమ్మెల్యేగా మాట్లాడుతున్నా. మీకిచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుంటూ వ్యాపారాలు చేసుకోండి. కానీ మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడితే ఊరుకునేది లేదు. ఖబడ్దార్" అంటూ తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, హీరో అల్లు అర్జున్ పై చేసిన తీవ్ర వ్యాఖ్యల పట్ల బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మండి పడ్డారు. విభజన జరిగి ఇన్నేళ్లయినా పరిస్థితి మారలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారూ... ఏపీ వాళ్లు తెలంగాణలో ఉండాలంటే ప్రత్యేకంగా వీసా తీసుకోవాలా? అని ప్రశ్నించారు. 11 ఏళ్ల తర్వాత కూడా ఈ రెచ్చగొట్టే మాటలు ఏంటి? ఇదేనా మీ కాంగ్రెస్ సంస్కృతి? మీ ఎమ్మెల్యేపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేదంటే తెలంగాణ సమాజం సైతం మీ కాంగ్రెస్ పార్టీని క్షమించదు" అని విష్ణువర్ధన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపతిరెడ్డి వ్యాఖ్యల వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్న విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు.

# నేడు ఎన్డీయే కూటమి నేతల కీలక భేటీ

(మొదటిపేజీ తరువాయి..)

పరిస్థితులు, ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో చోటుచేసుకున్న ఘటనల, తదుపరి కార్యాచరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ కీలక భేటీకి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహా ఎన్డీయే పక్షాలకు చెందిన నేతలు హాజరుకానున్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపాయి. దీంతో ఈ అంశంపై ఎన్డీయే మిత్రపక్షాల మధ్య మరింత మెరుగైన సమన్వయం సాధించడంతో పాటు కాంగ్రెస్ కు గట్టిగా సమాధానం చెప్పే విషయంపైనా ఎన్డీయే మిత్రపక్షాల నేతలు చర్చించే అవకాశం ఉన్నట్టుమాచారం.

ప్రస్తుతం జేపీసీ పరిశీలనకు పంపాలని నిర్ణయించిన జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లుల విషయంలో అనుసరించాల్సిన వ్యూహాలు, వచ్చే ఏడాదిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో కూటమి పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు వంటి పలు అంశాలపైనా ఈ భేటీలో చర్చించే అవకాశం ఉంది. ఇటీవల పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయే భాగస్వామ్య పక్షాల మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు వీలుగా ప్రతి నెలా సమావేశం కావాలని సూచించిన విషయం తెలిసిందే.

## దిక్కుతోచని స్థితిలో అన్నదాత!

(మొదటిపేజీ తరువాయి..)

మొగ్గు చూపుతున్నారు. దీంతో వ్యవసాయం రంగం సంక్షోభంలో పడింది. కాయకష్టం చేసి అందరి కడుపు నింపే రైతన్నలు.. తమ కడుపు నింపుకోవడానికి మాత్రం నానా అవస్థలు పడుతున్నారని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడారు. గతంలో ఉన్న జగన్ ప్రభుత్వం కానీ.. ఇప్పుడు చంద్రబాబు సర్కార్ కానీ రైతుల సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేటర్లకు కొమ్ముకొస్తున్నాయన్నారు. ఆమె ఇంకా, ఏమన్నారంటే.. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయకుండా, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకుండా రైతులను నిండా ముంచుతోంది చంద్రబాబు ప్రభుత్వం.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గతంలో వ్యవసాయం ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని రైతులను నమ్మించి మోసం చేసింది. ఇప్పటికైనా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి. మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చుకున్న సరుకులకు తగిన భద్రత కల్పించాలి. కౌలు రైతులను ఆదుకోవాలి. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి. ఇక ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలి.

ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటినా ఇంతవరకు ఈ పథకం అమలు గురించి ఊసే లేదు. ఓవైపు గిట్టుబాటు ధర అందక.. మరోవైపు ప్రభుత్వం ఇస్తామన్న రూ.20వేలు ఎప్పుడు వస్తాయో తెలియక అన్నదాతలు సతమతమవుతున్నారు. తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని.. అలాగే రాష్ట్రంలో రైతుల సమస్యలు తీర్చాలని.. కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. లేదంటే లేదంటే రైతుల పక్షాన ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నాం. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ తరపున మాట ఇస్తున్నాం. రైతులకు గిట్టుబాటు ధరలు లభించే వరకు ఈ ప్రభుత్వంపై పోరాటం చేస్తాం.

# పాపం పండింది సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు

- A-1గా సంజయ్
- A-2గా సాత్రిక టెక్నాలజీ



**విజయవాడ:** వైసీపీ హయాంలో అడ్డగోలుగా వ్యవహరించిన సీనియర్ ఐపిఎస్ సంజయ్ కు ఉచ్చు బిగుస్తోంది. సంజయ్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. అగ్నిమాపకశాఖ డీజీ గా ఉన్న సమయంలో సంజయ్ అవినీతికి పాల్పడ్డారని, ఇప్పటికే విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా ఇటీవలే సంజయ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. ప్రాథమిక సాక్ష్యాధారాల మేరకు, సంజయ్ పై ఏసీబీ కేసునమోదు చేసింది. A-1గా సంజయ్ ను, A-2గా సాత్రిక టెక్నాలజీ పేరును చేర్చింది.

# మహిళలను ఇంటికి పరిమితం చేయడం మారాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు.

ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పని చేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశించారు.

# వాజపేయి జయంతి ఘనంగా నిర్వహించాలి

- బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్

**విజయవాడ, మహానాడు:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఇక్కడి రాష్ట్ర కార్యాలయంలో జిల్లా పదాధికారుల సమావేశం మంగళవారం జరిగింది. బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి ఎన్.మధుకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి 100వ జయంతిని పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవం సందర్భంగా అన్ని పోలింగ్ బూత్‌లలో కూడా వాజపేయి జయంతి వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం ముగిసిందని, అలాగే బూత్ కమిటీల నిర్మాణం అద్భుతంగా జరుగుతుందని, రాబోయే రెండు రోజుల్లో మండల అధ్యక్షుల నియామకం జరగాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మోడీ పరిపాలన దక్షతకు ఆకర్షితులై ఎంతో మంది బీజేపీ చేరుతున్నారని, అదే విధంగా వైసీపీ కి చెందిన విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ రేపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరనున్నారని వెల్లడించారు.

# ఏపీ ఫైబర్ నెట్‌లో 410 మంది ఉద్యోగుల తొలగింపు

(మొదటిపేజీ తరువాయి..)

జీవీ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో ఉన్న ఫైబర్ నెట్ కార్యా లయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో చైర్మన్ జీవీ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు 5 ఏళ్లలో అవసరానికి మించి ఎక్కువ మంది ఉద్యోగులను ఏవిధమైన నియామక ఉత్తర్వులు, లేకుండా కనీసం విచారణ లేకుండానే వాట్సప్ మెసేజ్ పెడితే వారికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. తీసుకున్నవారు సంస్థ కోసం పనిచేస్తే పర్వాలేదు. కాని వారు శాసనసభ్యుల ఇంట్లో వంట పనులు, పార్లమెంట్ సభ్యుల ఇంట్లో డ్రైవర్లగా పనిచేస్తూ ఫైబర్ నెట్ నుంచి జీతాలు తీసుకుంటున్నారన్నారు. పని ఏమో వారికి సిఫార్సుల లేఖలు ఇచ్చిన వారి ఇళ్లల్లో... జీతం ఏమో ఫైబర్ నెట్ కార్యాలయంలో తీసుకుంటున్నారన్నారు. వారికి కనీసం అపాయింట్ మెంట్ లెటర్స్ కూడా లేకుండా డైరెక్ట్‌గా పేరోల్స్ లోకి తీసుకున్నారన్నారు.

అందుకే అలా గుర్తించిన 410 మందిని తొలగిస్తున్నామన్నారు. ఇంకనూ ఉద్యోగుల్లో అనర్హులు ఉంటే వారిని కూడా తొలగిస్తామన్నారు. సంస్థకు 70-75 శాతం మంది అవసరం లేకున్నా ఉద్యోగులను తీసుకున్నారన్నారు. చైర్మన్ బాధ్యతలు స్వీకరించాక ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల పట్ల నాకు ఏవిధమైన వ్యతిరేకత లేదన్నారు. అపాయింట్‌మెంట్ లెటర్స్ లేని వాళ్లను తక్షణమే తొలగిస్తున్నామన్నారు. అలాంటి వారి వల్ల నేడు సంస్థ నెలకు రూ. 4 కోట్లు చెల్లించాల్సి రావడంతోపాటు దివాలా అంచున ఉందన్నారు. ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియకుండా ఉందని, అలాంటి వారిని ఉపేక్షించకూడదన్నారు. మేము కక్షతో దురుద్దేశంతో ఉద్యోగులను తొలగించడం లేదన్నారు.

గత ప్రభుత్వం ఏపీఎస్ఎఫ్ఎల్‌కు రూ.1200 కోట్లు అప్పులు చేయడం సహా బకాయిలు రూ.900 పెట్టిందన్నారు. అక్రమంగా నియమితులైన ఈ ఉద్యోగులను తీయకపోతే, మేము రోడ్డున పడతామన్నారు. తొలగించిన ఉద్యోగులు ఎక్కువ మాట్లాడినా, ఇబ్బందులకు గురిచేసినా ఇంతవరకూ తీసుకువెళ్లిన శాలరీలు రికవరీ పెట్టాల్సి వస్తుంది, కేసులు పెట్టాల్సి వస్తుందన్నారు. ఉద్యోగులను నియమించిన వారికీ లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరతామన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎండీ లెక్కలేనితనంగా వ్యవహరించారన్నారు.

ఇలా ఉద్యోగుల నియామకానికి అనుమతులు ఇచ్చిన వారికి లీగల్ నోటీసులు పంపిస్తామని, అవసరమైతే రికవరీ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఇష్టమొచ్చినట్లు రిక్రూట్ చేశారు... దాన్ని సరిచేయాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. లేకపోతే మేము తప్పు చేసిన వారమవుతామన్నారు. లాభాల్లో ఉన్న సంస్థ నష్టాల్లోకి వెళ్లింది.. రూ. 2,160 కోట్ల అప్పులకు వెళ్లతారా అని ప్రశ్నించారు? ప్రభుత్వ రంగ సంస్థను ఒక పద్దతి ప్రకారంగా నడపాలి అని అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో 108 మంది ఉద్యోగుల కి నెలకు రూ. 40 లక్షలు చెల్లించగా గత ప్రభుత్వంలో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ.4 కోట్లు చెల్లించారన్నారు. గతంలో జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగిందన్నారు. ఈ 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను పూర్తిగా నిర్వీర్యం చేసేశారన్నారు. పెరగాల్సిన కనెక్షన్లు 10 లక్షల నుంచి సగానికి 5 లక్షలకు తగ్గి దివాళా అంచుకి సంస్థ ను తెచ్చారన్నారు. సంస్థలో జరిగిన అక్రమాలపై ఉక్కు పాదం మోపి, పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసును ఒక పద్దతి అనేది లేకుండా గత ప్రభుత్వం సంస్థను నడిపిందని చైర్మన్ జి.వి.రెడ్డి అన్నారు.

# ఏపీలో రూ.6,100 కోట్లతో బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ

- పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు బీపీసీఎల్ నిర్ణయం



**అమరావతి, మహానాడు:** ఏపీలో రూ.6,100 కోట్లతో బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ ఏర్పాటు కానుంది. ఈ మేరకు కంపెనీ బోర్డు మీటింగ్‌లో తీర్మానం చేశారు. ఎన్ఎస్ఈ, బీఎస్ఈలకు బీపీసీఎల్ లేఖ రాసింది. ప్రీ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తున్నామన్న బీపీసీఎల్ పేర్కొంది.

ప్రాథమిక అధ్యయనం, భూసేకరణ, ఫీజుబులిటీ.. పర్యావరణ ప్రభావ అంచనా పనులు చేపడుతున్నామని తెలిపింది. ఇంజనీరింగ్ ప్యాకేజీ, డిజైన్ల పనులు జరుగుతున్నాయని వెల్లడించింది.

# ఛాంపియన్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల




**ముంబయి:** క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఛాంపియన్స్ క్రికెట్ ట్రోఫీ షెడ్యూల్ ను ఐసీసీ మంగళవారం విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. 22న దుబాయ్‌లో భారత్-పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగనుంది.

గ్రూప్ దశలో భారత్ మొత్తం మూడు మ్యాచ్ లు ఆడనుంది. మ్యాచ్‌ల నిర్వహణ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించానున్నారు. మరోవైపు టీమిండియా మ్యాచ్‌లు విదేశాల్లోనే జరగనున్నాయి. భారత్ ఆడే మ్యాచ్ లన్నీ దుబాయ్ లో జరుగుతాయి.

ఈ సారి ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. గ్రూప్-ఏలో భారత్, పాక్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ఉన్నాయి. మార్చి 4న సెమీఫైనల్-(1) 5వ తేదీన సెమీ ఫైనల్ -(2), మార్చి 9న ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. సెమీ-ఫైనల్, ఫైనల్ రెండింటికీ రిజర్వ్ రోజులు ఉంటాయి.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి

- ఉత్తరాంధ్ర పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపు



**విశాఖ:** అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ సిపి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపు నిచ్చారు..మంగళవారం విశాఖ నగరంలో విజయసాయిరెడ్డి నివాసంలో శ్రీకాకుళం జిల్లా నాయకులు ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల సమయానికి అందరూ సన్నద్ధం కావాలన్నారు.. ప్రస్తుతం ఉన్న 175 అసెంబ్లీ స్థానాలు 225 కానున్నాయని,అలాగే అందులో మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లాలన్నారు జిల్లా పార్టీ నాయకులతో ఆయన పలు అంశాలు చర్చించడంతో పాటు సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఈ సమావేశానికి ధర్మాన కృష్ణ దాస్ ,గొర్లె కిరణ్ కుమార్ , పేరాడ తిలక్ , పిరియా సాయిరాజ్ , చింతాడ రవికుమార్ , అందవరపు సూరిబాబు ,గేదెల పురుషోత్తం ,అంబటి శ్రీనివాస్, కిల్లి సత్యనారాయణ ,దుంపల లక్ష్మణరావు ,బొగ్గు రామకృష్ణ ఇతర పార్టీ ముఖ్యనాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 25, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 25, డిసెంబర్ 2024



# అటల్ జీ ఆలోచించారు.. మోదీ ఆచరిస్తున్నారు

- రాయి మీద కూడా మొక్కను నాటడం మోదీకే సాధ్యం
- తెలంగాణలో బీజేపీ వికాసం మొదలైంది
- ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకోపన్యాసంలో పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ సుధాంశు త్రివేది

**హైదరాబాద్:** వాజ్‌పేయి స్మారకోపన్యాసం జరిగేందుకు హైద రాబాద్‌ను మించిన సరైన ప్రదేశం మరొకటి ఉండదు. వాజ్ పేయి సమయంలో ఎక్కువ ఎంపీలను ఇచ్చిన ప్రాంతం కూడా ఇదే. 29 మంది ఎన్డీయే ఎంపీలు ఇక్కడ గెలిచారు. తెలంగాణలో ఈసారి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. నాడు కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండేవారు.

వాజ్ పేయి పేర్కొన్నట్లు.. తెలంగాణలో బీజేపీ వికాసం మొదలైంది. మొదటిసారి ఎంపీగా ఎన్నికైనప్పుడే వారి సామ ర్థ్యాన్ని చూసి అందరూ ఏనాటికైనా ప్రధాని అవుతారను కున్నారు. 40 ఏళ్ల తర్వాత వారు ప్రధానిగా దేశానికి సేవ చేశారు. భారతదేశ చరిత్రలో.. కేవలం ఇద్దరే.. నాయకు లుగా పుట్టి ప్రధానమంత్రి అయిన వారిద్దరే. ఒకరు వాజ్ పేయి. రెండోది మోదీ. 1980 నుంచి 1996 వరకు ప్రతి ఒక్కరూ వాజ్ పేయి గారు ప్రధాని కావాలని కోరుకున్నారు. 2007 నుంచి 2014 వరకు ప్రతి ఒక్కరూ మోదీ ప్రధాని కావాలని కోరుకున్నారు.మిగిలిన వారు పరిస్థితులకు అను గుణంగా ప్రధానమంత్రి అయ్యారు. వీరిద్దరూ నాయకులుగా గుర్తింపు పొందిన తర్వాత ప్రధానమంత్రి అయ్యారు. భారతదేశంలో ప్రజల ద్వారా ఎన్నికైన తొలి ప్రధానమంత్రి వాజ్ పేయి.

ప్రభుత్వం ఏర్పాటైన.. తర్వాత తొలి నిర్ణయం.. పోఖ్రాన్ అణు పరీక్షలు.

1974తో పోలిస్తే.. 1998 పరీక్షలు చాలా భిన్నమైనవి. 1974లో మన పరీక్షలకు ముందే అమెరికా కు తెలిసిపోయి తీవ్ర విమర్శలు చేసింది. కానీ 1998లో చేసిన పరీక్షల విషయం అమెరికా నిఘా సంస్థకు, రష్యా నిఘా సంస్థకు పత్తాలేదు. మేం శాంతియుత అవసరాలకు మేం అణుపరీక్షలు చేశాం. ఇప్పుడు మేం అణ్వస్త్ర దేశం అని ఘనంగా ప్రకటించుకున్నాం.

ఇవాళ కొందరు మోదీ జీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. నాడు అది మరెంత తీవ్రంగా ఉండేదో ఆలోచించుకోండి. నాడు మన ఆర్థిక పరిస్థితి కూడా అంత బలంగా లేదు. దేశంలో ఒక్క డాలర్ కూడా పెట్టుబడి రాని పరిస్థితుల్లో.. ప్రవాస భారతీయులు 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు.

1999 నుంచి 2004 మధ్య 6 కోట్ల ఉద్యోగాల కల్పన జరిగింది. 1998 మేలో పోఖ్రాన్ పరీక్షలు చేస్తే.. మార్చి2000 నాటికి అంటే 22 నెలల్లో.. వచ్చిన మార్పు ఏంటంటే.. మొదటిసారి అమెరికా అధ్యక్షుడు (బిల్ క్లింటన్) 5 రోజులు భారత్ లో ఉన్నాడు. ఇది విపత్కర పరిస్థితుల్లోనూ ఎలా వాజ్ పేయి దేశాన్ని ముందుకు నడపాలో ఆయనకు బాగా తెలుసు. భారత పర్యటనకు అమెరికా అధ్యక్షుడు వస్తే.. ఆ వెంటనే పాకిస్తాన్ లోనూ పర్యటించేవారు. కానీ ఆ పర్యటనలో పాకిస్తాన్ లో కనీసం 5 గంటలకు కూడా పాక్ లో అమెరికా అధ్యక్షుడు గడపలేదు. అమెరికా, జపాన్ ఆంక్షలు విధిస్తే ఏమాత్రం ఆలోచించలేదు.యురోపియన్ కంపెనీలను, వియత్నాం, కంపెనీలను ఆహ్వానిస్తాం. మాకేం భయం లేదని వాజ్ పేయి బలమైన సంకేతాన్నిచ్చారు.

వాజ్‌పేయి అమెరికాలో ఉన్నప్పుడు.. వారి ప్రసంగాన్ని వినేందుకు ఆ దేశం నలుమూలలనుంచి భారతీయులు ఉత్సా హంగా వచ్చారు. అది వారి పట్ల ప్రజలకున్న గౌరవానికి నిదర్శనం. 2002లో నేను అమెరికాలో పీవీ నరసింహారావు ని కలిసే అవకాశం కలిగింది. ఈ సందర్భంగా పీవీ తో.. మాట్లాడుతూ.. 'దేశం విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు అద్భుతమైన పాలనాదక్షతను మీరు చూపించిన తీరు.. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే మొదటిసారి చూశాను. ఆర్థిక సంక్షోభం దిశగా దేశం వెళ్తున్నసమయంలో, మండల్ కమిషన్ పేరుతో కుల ఉద్యమాలు తీవ్రమైన సందర్భంలో, పంజాబ్ లో ఉగ్రవాదం సమసిపోకముందే కశ్మీర్ లో ఉగ్రవాదం పెరుగుతున్న సమయంలో, LTTE ద్వారా.. దేశ ప్రధాని హత్య జరిగి విపత్కర పరిస్థితులు నెలకొన్న సమయంలో.. మీరు చూపిన చొరవ గొప్పది. ఇది కాకుండా మైనారిటీ ప్రభుత్వాన్ని మీరు నడిపారు. అలాంటప్పుడు మీరు వాజ్ పేయి సలహాలు తీసుకునేవారా?' అని అడిగాను.

దానికి ఆయన స్పందిస్తూ.. కఠినమైన పరిస్థితులు ఎదుర వుతున్నప్పుడు వాజ్ పేయి ఫోన్ వస్తుంది. సూచనలు అందుతాయన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 243 సీట్లున్నప్పటికీ.. 182 సీట్లున్న (1999లో) బీజేపీయే బలమైన సంకీర్ణాన్ని నడుపుతోందని పీవీ గారన్నారు.

అటల్ ని దేశమంతా నాయకుడిగా గుర్తిస్తారు. నన్ను నా పార్టీ నాయకుడు కూడా ఎంపీగా గుర్తించడం లేదు అని పీవీ




గారన్నారు. భారతదేశంలో అటల్ జీ ప్రభుత్వంలో వచ్చిన పెద్ద మార్పు.. అయోధ్యకు సంబంధించి.. రాడార్ ద్వారా గ్రౌండ్ పెనిట్రేషన్ చేస్తూ.. మందిరం అక్కడే ఉందన్న ఆధారాలు కోర్టు ముందు పెట్టారు. రామమందిర నిర్మాణం మోదీ హయాంలో వచ్చింది. దేశంలో రాజకీయాలను ఐదేళ్లలో వచ్చిన మార్పు కాకుండా.. 30-40 ఏళ్ల తేడాలో చూడాలి. 1991లో దేశంలో కేవలం ఆరు రోజుల ఫారిన్ రిజర్వు ఉండేవి.

అదే సమయంలో.. కేవలం 1 బిలియన్ డాలర్ ఫారిన్ ఎక్స్చేంజ్ రిజర్వ్ ఉండేది. 2004లో వాజ్‌పేయి సమ యంలో ఇది 100 బిలియన్ డాలర్లు అయింది. మోదీ దీన్ని 500 బిలియన్ డాలర్లకు తీసుకొచ్చారు. ఇప్పుడు 600 బిలి యన్ డాలర్లు దాటింది. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రశాం తంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం వారికే చెల్లింది.

పార్లమెంటులో దాడి సమయంలో ఒక అధికారి వాజ్ పేయి వద్దకు వచ్చి.. దాడి గురించి టీవీలో వచ్చిన వార్తలను చూపిస్తూ.. ఎమర్జెన్సీ సమావేశం ఏర్పాటుచేయాలని సూచించగా.. దీనికి వాజ్ పేయి సమాధానమిస్తూ.. ఇప్పుడు సిస్టమ్ యాక్టివేట్ అయింది. అధికారులంతా పరిస్థితిని కంట్రోల్ చేసే పనిలో ఉన్నారు. నేను ఇప్పుడు సమావేశానికి పిలిస్తే..నాకు ఏం చెప్పాలనే దానిపైనే వారు పనిచేస్తారు. అని కూల్ గా సమాధానం ఇచ్చారు.

వారు వారి పనిచేసిన తర్వాత ఫైనల్ రిపోర్టు తీసుకుందాం అన్నారు.

ఇది వాజ్ పేయి గారి స్థిత ప్రజ్ఞతకు నిదర్శనం.

1901 జనవరి 1 నాడు దేశంలో బ్రిటిషర్ల ప్రభుత్వం ఉంది. 1951 జనవరి 1 నాడు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. 2001 జనవరి 1 నాడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. అదే సమయంలో.. గుజరాత్ లో మోదీ సీఎంగా ఉన్నారు. వరుసగా మూడు సార్లు ఒకపార్టీ స్పష్టమైన మెజారిటీతో గెలిచింది.

ఆ తర్వాత వరుసగా మూడుసార్లు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది

19వ దశకంలో.. బ్రిటిషర్లు.. 20 శతకం కాంగ్రెస్ దేశాన్ని పాలిస్తే. 21 దశకాన్ని బీజేపీ పాలిస్తోంది.

2001 నుంచి భారతదేశ సక్సెస్ స్టోరీ మొదలైంది. 2003-04లో మొదటిసారి మనం కరెంట్ అకౌంట్ సర్ ప్లస్ అయ్యాం. అదే ఏడాది 100 బిలియన్ల డాలర్ల ఫారిన్ ఎక్స్ ఛేంజ్ అందుకున్నాం.

స్వామి వివేకానంద గారు సూచించినట్లుగా దేశం ముందుకెళ్తుంది. ఎలాంటి ఆందోళన అక్కర్లేదు. వాజ్ పేయి ఆదేశించారు. మోదీ దీన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

జన్ ధన్ అకౌంట్లు సాధ్యమా అని అనుమానాలు తలెత్తాయి. ఆర్బీఐ కూడా ఇది సాధ్యం కాదని చెప్పింది. ఇవాళ్ 54 కోట్ల జన్ ధన్ అకౌంట్లు వచ్చాయి.

డీబీటీ ద్వారా ఆ అకౌంట్లలో పంపించారు. నాడు అటల్ జీ ఆలోచించారు. దీన్ని మోదీ ఆచరిస్తున్నారు. రాయి మీద కూడా మొక్కను నాటడం మోదీ కే సాధ్యం.

ఒకప్పుడు భారతదేశాన్ని అప్పుల కుప్ప అనేవారు. కానీ ఇవాళ మోదీ నిర్ణయాల కారణంగా.. IMF చీఫ్ ఇటీవల మాట్లా డుతూ.. వచ్చే ఏడాది ప్రపంచ గ్లోబల్ గ్రోతరేట్‌లో భారత్ వాటా 15%గా ఉంటుందని స్పష్టం చేశారు. ఇది భారత దేశం వాజ్‌పేయి స్వప్నించిన లక్ష్యాలను చేరుకునే క్రమంలో మోదీ నాయకత్వంలో ముందుకెళ్తున్న తీరుకు నిదర్శనం.

# గంటలో శ్రీవారి దర్శనం

- ఫేస్ రికగ్నిషన్ ఎంట్రన్స్ యంత్రాల పనితీరు పరిశీలన

**తిరుమల:** మారుతున్న సాంకేతిక విజ్ఞానంతో జటిల సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. అందులో భాగంగా స్వామివారి దర్శనం కోసం ఇబ్బందులు పడుతున్న భక్తుల సమస్యలు తీర్చేందుకు ఏఐ ప్రత్యామ్నాయంగా రాబోతుంది.

తిరుమల శ్రీవారి దర్శనం ఎటువంటి వెయిటింగ్ లేకుండా కేవలం గంట సమయంలో కల్పించే విధంగా ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానంతో టిటిడి ఏర్పాటు చేయనున్న ఫేస్ రికగ్నేషన్ ఎంట్రన్స్ యంత్రాల పనితీరును సోమవారం తిరుమలలో ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు.

ఏషియన్ కంపెనీకి చెందిన సిటీ ఆర్ యు హెచ్ కంపెనీ ప్రతినిధులు సోమవారం తిరుమల లో ఈ యంత్రం పనిచేయడం ఎలా అనే అంశంపై అధికారులకు పాలక మండలికి వివరిం చారు. ప్రయోగాత్మకంగా ఈ మిషనరీ ని టిటిడి పాలక మండలి అధ్యక్షులు బి.ఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు కార్యనిర్వహణాధికారి సిహెచ్ వెంకయ్య చౌదరి, పాలకమండలి సభ్యుల ముందు పనితీరును ప్రదర్శించారు.

ఇదే తరహాలో మరికొంతమంది కంపెనీల నుండి ఫేస్ రికగ్ని షన్ మిషనరీని టిటిడి యాజమాన్యానికి ప్రదర్శించనున్నారు. దాదాపు8 కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించిన ఫేస్ రికగ్నేషన్ ఆధునిక పరికరాలను అందించేందుకు ఇప్పటికే



టీటీడీని సంప్రదించాయి. అన్ని కంపెనీల నమూనాలను పరిశీలిం చిన అనంతరం ఏ కంపెనీ నుండి యంత్రాలను సమకూర్చు కోవాలని అంశంపై టిటిడి పాలకమండలి ఒక నిర్ణయం తీసుకోనుంది.

ఈ ప్రయోగాత్మక పరిశీలనలో వారం రోజుల్లో పూర్తి చేసి మరో మూడు మాసాలలో లోపు తిరుమలలో రెండు ప్రదేశాలలో దాదాపు ఒకొక్క ప్రదేశంలో 45 ముఖ ఆధారిత యంత్ర పరిక రాలను అమర్చేందుకు టీటీడీ పూర్తి సన్నాహాలు చేస్తోంది.

# వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి

- రెండు మెగావాట్ల వరకు ఉత్పత్తికి అనుమతులు.. ఉత్పత్తి అయిన విద్యుత్ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,**

రాష్ట్రంలో ప్రధానమంత్రి కుసుమ్ కాంపోనెంట్- A పథకం ద్వారా రైతుల పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఆదేశాలు జారీ చేసినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ కార్యక్రమం ద్వారా రైతుల పొలాల్లో సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసి వారికి అదనపు ఆదాయ మార్గా లను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని డిప్యూటీ సీఎం తెలి పారు. ఈ పథకం కింద 0.5 మెగావాట్ల నుండి రెండు మెగావాట్ల వరకు సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఎండిపోయిన లేదా పాడుబడిన వ్యవసాయ భూములపై ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ విధంగా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తిని చేయడంతో పాటు రైతులకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.

రైతులు తమ భూమిని సోలార్ విద్యుత్ ప్లాంట్ అభివృద్ధి కోసం డెవలపర్లకు లీజుకు ఇచ్చుకోవచ్చు, ఈ సందర్భంలో భూమి యజమానికి డెవలపర్లకు మధ్య డిస్కమ్‌ల ద్వారా ఒప్పంద మేరకు



లీజు మొత్తం అందించబడుతుందని తెలిపారు.

రైతులు, రైతు బృందాలు, సహకార సంఘాలు, పంచా యతీలు, ఫార్మర్ (ప్రొడ్యూసర్ ఆర్గనైజర్లు), వాటర్ యూజర్ అసోసి యేషన్లు సైతం ఈ పథకం కింద దరఖాస్తు చేయవచ్చు అని తెలిపారు. ఈ పథకం కోసం దరఖాస్తులు TGREDCO ద్వారా ఆన్ లైన్ లో సమర్పించాలని, లిస్టులో పేర్కొన్న సమీప సబ్ స్టేషన్ ను ఎంపిక చేసుకొని అక్కడ సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

డిస్కం ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును రూ. 3.13/కిలో వాట్ గంట ధర వద్ద 25 సంవత్సరాల పాటు కొనుగోలు చేస్తుం దని తెలిపారు.

**క్రిస్మస్ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నివాసంలో నిన్న క్యారెల్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. టీ యస్ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ఆధ్వర్యంలో ఈ వేడుకల్లో చెరిష్ ఫౌండేషన్ సభ్యులు, ఆర్సిఎం యూత్ సభ్యులు పాల్గొన్నారు**



# పులిపంజా దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూపిస్తాం

- నాలుగేళ్లలో మేము తిరిగి అధికారంలోకి వస్తాం
- అప్పుడు మేం ఆపినా కార్యకర్తలు ఆగే పరిస్థితి ఉండదు
- కక్ష తీర్చుకోవడంలో కూటమి ప్రభుత్వం కొత్త పద్ధతులు
- అరెస్టై గుంటూరు జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించిన వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**గుంటూరు:** మంచి చేస్తారని చంద్రబాబుకి ప్రజలు అధికారం ఇస్తే, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై కక్ష తీర్చుకోవడంతోనే ఆయన పని చేస్తున్నారని వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆక్షేపించారు.

చంద్రబాబు వ్యవహారం చూస్తుంటే ఎలా వేధించాలనేది తమకు నేర్పిస్తున్నట్లుగా ఉందన్న ఆయన, ఇలా అక్రమ కేసు లతో భయభ్రాంతులకు గురి చేయాలని శిక్షణ ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. చంద్రబాబులా తమ పార్టీకి గుంటనక్క తెలివి తేటలు లేవని, నేరుగా పులిపంజా దెబ్బ రుచి చూపిస్తామని గుంటూరు జైలు వద్ద మీడియాతో మాట్లాడిన శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

మాజీ ఎంపీ నందిగం సురేష్ అక్రమ కేసుల్లో అరెస్ట్ అయి దాదాపు నాలుగు నెలలవుతోంది. మాజీ ఎంపీ అయినా కూడా ఆయన పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. కనీసం తాగడానికి వాటర్ బాటిల్ తెచ్చుకోవడానికే అనుమతి నిరాకరించారంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థమవు తుంది. దీని గురించి మేం ప్రశ్నిస్తే మరింత రెచ్చిపోతున్నారు. సీఎం కొడుకు, మంత్రి నారా లోకేష్ నేరుగా ఫోన్ చేసి ఆదేశాలిచ్చే పరిస్థితి. ఆయన ఆదేశాలు పాటించకపోతే ఏమవుతుందో అని అధికారులు భయపడుతున్నారు.

మూడు నాలుగేళ్ల క్రితం జరిగిన సంఘటనలకు సంబం ధించి ఎలాంటి ఆధారాలు లేకున్నా, అప్పటికప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నందిగం సురేష్‌కు బెయిల్ రాకుండా చూస్తు న్నారు. అందుకే వాటిని తప్పుడు కేసులు అనాల్సి వస్తుంది.

ఇప్పుడు సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్న విధంగా ఆనాడు వైయస్ జగన్ కూడా వ్యవహరించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. అధికారంలో ఉన్నామని ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టలేదు. మాపై ఉన్న కేసులను తీసేయించాలని ప్రయత్నించలేదు. చట్టం తన పని తాను చేసుకుని పోయేలా ఎక్కడా కలుగజేసుకోలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాత కేసులు తిరగదోడటంతో పాటు, ప్రత్యర్థులపై కొత్త కేసులు పెట్టి వేధిస్తున్నారు. న్యాయంగా ధర్మంగా వ్యవహరి స్తారని మేం ఏమరపాటుగా ఉన్నాం. ఇలా అక్రమంగా జైల్లో పెడతారని ఊహించలేదు.కింది కోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు న్యాయస్థానాల్లో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని రెచ్చిపోతున్నారు. వైయస్సార్‌సీపీ ఉనికి లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారు. రెండు నెలలుగా సోషల్ మీడియా కేసులతో కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారు. ఇది మామూలు కక్ష సాధింపు కాదు. శాశ్వతంగా లేకుండా చేయాలనేది వారి అజెండాగా కనిపిస్తోంది. కేసులు మీద కేసులు పెడుతున్నారు. పీటీ వారెంట్‌లతో జైళ్లకు తిప్పుతున్నారు.ముగ్గురు పిల్లల తల్లి అని కూడా చూడకుండా పెద్దిరెడ్డి సుధారాణిని, ఆమె భర్తను జైల్లో పెట్టారు. జగన్ మీద అభిమానంతో ఎప్పుడో రెండేళ్ల కిందట పెట్టిన పోస్టును చూపించి అరెస్టు చేశారు. గుంటూరులో రెండు వారాల క్రితం వైఎస్సార్సీపీ కార్యకర్త ప్రేమ్‌ను అర్థరాత్రి అరెస్ట్ చేశారు. ఇంట్లో ఆడవారిని భయపెట్టి.. వచ్చింది పోలీసులో.. రౌడీలో అర్థం కానిపరిస్థితిలో నంబర్ లేని కారులో తీసుకెళ్లిపోయారు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం నక్సలైట్ల విషయంలో ఇలాంటి అరెస్టులను చూశాం.

కూటమి నాయకులు ప్రవర్తిస్తున్న తీరు చూస్తుంటే వేధింపులు ఎలా చేయాలో మాకు నేర్పిస్తున్నట్టుగా ఉంది. భవిష్యత్తులో అధికారంలోకి వస్తే మేం ఎలా వ్యవహరించాలో రాసిపెట్టుకోమని మాకు సూచించినట్టుగా అర్థమవుతోంది. నాడు వైఎస్ జగన్ కూడా చంద్రబాబులా అనుకుని ఉంటే మేం అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే చంద్రబాబు జైల్లో ఉండేవాడు. మేం అలా అనుకోలేదు కాబట్టే ఆయన కేసుల్లో సుదీర్ఘ దర్యాప్తు చేసి పూర్తి ఆధారాలతో అరెస్ట్ చేశాం.

చంద్రబాబు గతంలో సీఎంగా పనిచేసినప్పటి కంటే మరింత దిగజారి పోయారు. ప్రజలు అధికారం ఇచ్చింది ఏ విధంగా దండుకోవాలి? మన సంపద ఎలా పెంచుకోవాలి? మన వారికి ఆ సంపద ఎలా పంచాలి? ప్రత్యర్థులను ఎలా వేధించాలి? వారి ప్రయోజనాల కోసం ఎలా పని చేయాలి? అన్న ధోరణిలోనే చంద్రబాబు పని చేస్తున్న విషయం ఈ ఆరు నెలల పాలనతో ప్రజలకు అర్థమైంది.

మేం మౌనంగా ఉన్నామంటే చేతకాక కాదని గుర్తు పెట్టుకోవాలి. డైవర్షన్ పాలిటిక్స్ ఎల్లకాలం నడవవు. మేం అధికారంలోకి వచ్చాక ఇవన్నీ మేం చేయలేమా? మేం వద్దన్నా మా వాళ్లు ఆగుతారా? ఎక్కడికక్కడ ఇదే పని చేయడం మొదలు పెడితే వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలి.

వైయస్సార్‌సీపీ దగ్గర వారి లాగా గుంటనక్క తెలివితేటలు ప్రదర్శించడం ఉండదు. మేం అధికారంలోకి వచ్చాక పులి పంజా దెబ్బ రుచి చూపిస్తాం. దెబ్బ కొడుతున్నావంటే, ఎలాగైనా కొట్టొచ్చని చూపిస్తున్నా వంటే.. ఎలాగైనా కొట్టడంలో నీ కన్నా బలంగా కొట్టడంలో నీకన్నా బలంగా కొట్టగలమని నిరూపిస్తాం.. ఆ సత్తా వైఎస్సా ర్సీపీకి ఉంది. వైయస్సార్సీపీ అభిమానులు కొట్టే దెబ్బ చాలా భయంకరంగా ఉంటుంది. ఇప్పటికైనా ప్రాప్తకాలజ్ఞతతో ఆలో చించి చంద్రబాబు, ఆయన అనుచరులు ఆలోచిస్తే ఆయనకు, వారి పార్టీకి, రాష్ట్రానికి, మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఆరు నెలల్లోనే ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. కూటమి పార్టీల్లోనే తన్నుకుంటున్నారు. ఇంకో ఆరు నెలలాగితే రోడ్డున పడతారు. ఆ పై రెండేళ్లాగితే ఎన్నికలొస్తాయి.

ఇదంతా దృష్టిలో ఉంచుకుని విజ్ఞతతో ఆలోచించ మని చంద్ర బాబుకు, కూటమి నాయకులకు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జునతో పాటు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, నాయకులు ఆయన వెంట ఉన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధికి విజయవాడ పటమట లంక వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు విరాళం ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి రూ.5 లక్షల చెక్కును అందించారు. చెక్కును అందజేసిన వారిలో గద్దం బుచ్చారావు, మన్నెం శ్రీనివాసరావు, కడియాల మురళీ కృష్ణ, ద్రోణవల్లి సుధాకర్, కాట్రగడ్డ రామకోటేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు, ధూళిపాళ్ళ కృష్ణమూర్తి ఉన్నారు.



బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత సీఎం వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించినమాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 25, డిసెంబర్ 2024

## 42 శాతం రిజర్వేషన్లను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకై పోరాటం చేస్తాం
- బీసీల సంక్షేమ పథకాలకు ప్రభుత్వం తూట్లు
- బీసీ సంక్షేమం కోసం ఎన్ని నిధులు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టీకరణ
- ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ మరియు విశ్వకర్మ కుల సంఘం నాయకులు



**హైదరాబాద్:** కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని, హామీల అమలు కోసం పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా బీసీలకు ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

మంగళవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు మరియు విశ్వకర్మ కుల సంఘాల నాయకులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. తమకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీసీల సమ స్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను కుదేలు చేస్తున్నదని విమర్శిం చారు. కుల వృత్తుల వారికి ప్రభుత్వం కనీస మద్దతు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యధికంగా బీసీ విద్యార్థులు లబ్ధిపొందే ఫీజు రియింబర్స్ మెంట్, పూలే స్కాలర్ షిప్ పథకాల నిధుల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బీసీలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐక్యతను చాటి హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీద్దామని చెప్పారు.

ఈ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు బొల్లా శివ శంకర్ , తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, దాసరి నరేష్ ముదిరాజ్, నాగ భూషణం ముదిరాజ్, భిక్షపతి ముదిరాజ్ మరియు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ & ఫౌండర్ విశ్వనాథుల పుష్పగిరి, జాతీయ సహాయ కార్యదర్శి చొల్లేటి ప్రభాకర్, అబ్బోజు రామ్ సుధాకరా చారి, హేమ జిల్లోజు, స్థపతి, యూత్ వింగ్ కార్యదర్శి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా కృషి చేస్తా..

- ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం:** ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యంగా ఉండేం దుకు తన వంతు కృషి చేయడమే ఆయన లక్ష్యము అని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పోతుకుంట రోడ్డు లోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను వారు ప్రారంభించారు.

అనంతరం డయాలసిస్‌కు సంబంధించిన గదులను, పరికరాలను వారు అక్కడి వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.






తొలుత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పురస్కరించు కొని,వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం డయాలసిస్ గదులను మంత్రితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు శేఖర్, టిడిపి నాయకులు కమతం కాట మయ్య పరిసే సుధాకర్లతో కూడా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ డయాలసిస్ సెంటర్లు 50 కి పైగా ఉన్నాయని, ప్రజలందరికీ అనారోగ్య సమస్యలు లేకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజల వద్ద గల అనారోగ్య విషయాలను తెలుసుకొని, సంబంధిత వైద్యులకు తెలిపి చక్కటి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్న వారందరికీ కూడా పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని ఆప్యాయతతో పలికి, వైద్య సేవలు అందించాలన్నారు. ఎక్కడ కూడా ఎటువంటి ఫిర్యాదులు అందరాదని వారు సూచించారు. గతంలో డయాలసిస్ రోగులు చాలా దూరం వెళ్లే వారిని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా, ధర్మారంలోనే డయాలసిస్ ఉండే విధంగా చేయడం జరిగి ందన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు వారు తెలియజేశారు. వైద్యులందరూ సేవాభావంతో కూడిన విధులను నిర్వర్తించినప్పుడే ప్రజల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డయాలసిస్ స్టేట్ మోడల్ ఆఫీసర్ నిర్మల గ్లోరీ, సత్య సాయి జిల్లా డీఎంహెచ్వో పైరోజు బేగం, డిసిఐహెచ్ఎస్ తిపేంద్ర నాయక్, అనంతపురం డి సి హెచ్ ఎస్ పాల్ రవి కుమార్, ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి,స్థానిక ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, డాక్టర్ వివేక్, ఏవో ఉదయ్ కుమార్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవా నంద్, స్థానిక బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, జింకా చంద్ర శేఖర్, షాకే ఓబులేష్, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు తుంగలో తొక్కిన జగన్ ప్రభుత్వం!

- వెస్ట్ బైపాస్ పనుల పరిశీలనలో కేంద్ర మంత్రి పెమ్మసాని

**విజయవాడ, మహానాడు:** ఇక్కడి వెస్ట్ బైపాస్ పనుల పురోగతిపై గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ బైపాస్ పనులకు సంబంధించి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధన ప్రకారం ప్రతి రెండు కిలోమీటర్లకి అండర్ పాస్ మార్గాలు వేయాల్సి ఉండగా, రాజ ధాని నిర్మాణంలో భాగంగా ప్రజా రవాణా సౌకర్యార్థం ప్రతి ఒక కిలోమీటర్ కు ఒక అండర్పాస్ ఉండేలా 2014-19 మధ్యలో టీడీపీ ప్రభుత్వం సంపూర్ణ అనుమతులతో కూడిన ఏర్పాట్లను చేసింది. అంతర్గత రహదారులకు కనెక్టివిటీ బాగుండే విధంగా, ప్రజా రవాణా సౌకర్యం కొద్దీ ప్రతి కిలోమీటర్ కు ఒక అండర్ పాస్ ఉండాలని నిర్ణయించిందని తెలిపారు. ఇంకా, ఆయన



ఏమన్నారంటే.. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనుమతులను తుంగలో తొక్కి, పాత నిబంధనలను కొనసాగించమని అధికారు లకు ఆదేశించింది. ప్రజల సౌకర్యార్థం అధికారులు ఇచ్చే ప్రపోజల్స్ ప్రకారం పది అండర్ పాస్ లు ఇచ్చారు.

వాస్తవానికి ఇది ఏప్రిల్‌కి పూర్తి కావాల్సి ఉండగా, జగన్ ప్రభుత్వం నిర్ణయాల వలన మరో ఏడాదిన్నర వరకు ఈ నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయి. పరిపాలనపై అవగాహన, దూరదృష్టి లేని ఒక జగన్మోహన్ రెడ్డి వంటివి వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఇలా ప్రజాధనం రూ. 400 కోట్లు, విలువైన సమయం వృధా అవుతుందనదానికి ఇదొక ప్రత్యక్ష ఉదాహరణగా నిలు స్తుంది. రాబోయే రోజుల్లో ఇలా ఆలస్యం, ఇబ్బందులు ఎదురు కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ పర్యటన చేపట్టాం. ఏదైనా చిన్న చిన్న సమస్యలు ఉన్నా సరే అధికారులతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తాం. చంద్రబాబు నాయుడు వంటి విజన్ ఉన్నటువంటి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఏ ఒక్క రైతుకి, ప్రజలకి అన్యాయం జరిగదు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ , సిఆర్డిఏ అదనపు కమిషనర్ జీ.ఎస్. సాయి ప్రవీణ్ చంద్, ఎన్ హెచ్ పి డి పార్వతీశం, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ సి ఈ ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నేతలు పట్టాభిరామయ్య బెల్లంకొండ నరసింహారావు, జమ్ముల అనిల్, నవయుగ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్, మేనేజర్ రామకృష్ణ, ఆదాని సంస్థ తరఫున ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీరామ్ మూర్తి, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కన్సల్టింగ్ టీం లీడర్ బసవేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## చట్టం వినియోగానికి సాంకేతిక పరిజ్ఞానం జోడించాల్సి ఉంది

- వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి
- గ్రామ, పట్టణ స్థాయిల్లో విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించాలి
- 24 గంటల్లోపే రైతు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ
- దిగ్విజయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ
- ఆహారం, పౌర సరఫరాలు మరియు వినియోగ దారుల వ్యవహారాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్





**విజయవాడ:** వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులు వుగా అరికట్టవచ్చని ఆహారం, పౌరసరఫరాలు మరియు విని యోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతోపాటు సౌకర్యాలు గురించి, అవగాహన తీసుకురావ లసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జాతీయ వినియోగ దారుల దినోత్సవ చట్టంలో ప్రతి ఏడాది అనేక మార్పులు తీసుకుంటున్నామన్నారు.

మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఈ చట్టం పై ప్రజల్లో అవగాహన లేదన్నారు. వినియోగదారులకు ఈ చట్టం పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం ఇతివృత్తంగా తీసుకున్నారన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఇబ్బందులను గుర్తించి వాట్సాప్ ద్వారా రైతుల వద్ద నుండి 22,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వారికి 48 గంటల్లో నగదు వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కాని అనుకున్న దానికన్నా ముందుగానే రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే రూ. 5,300 కోట్లు జమ చేసామన్నారు. అదేవిధంగా దీపం-2 పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసినప్పుడు అనేక ఇబ్బం దులు ఉన్నా, వినియోగదారులకు అనుకున్న సమయానికే 75,00,000 ఉచితగ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నా మన్నారు. ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పేద బలహీన వర్గాలను ఆదుకునే విధంగా వినియోగదారుల చట్టంలో మార్పులను పొందుపరిచారన్నారు. వినియోగదారుడికి నష్టం జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకువచ్చినాయన్నారు. ఏ చిన్న విషయంలో అయినా వినియోగదారుడు నష్టపోతే ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

పౌర సరఫరాల శాఖ కమిషనర్ జి. వీరపాండ్యన్ మాట్లా డుతూ.. ప్రతీ ఏడాది వినియోగదారుల హక్కుల కోసం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. వినియోగదారుల హక్కులపై అవగాహనా కోసం అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనేకమైన పోటీలు నిర్వహించామన్నారు. వినియోగదారుల హక్కులను విరివిగా తీసుకువెళ్ళడానికి టెక్నాలజీని ఆయు ధంగా వాడుకోవాలని, ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం ఇందులో ఉండాలన్నారు. జిల్లా వినియోగదారుల ఫోరమ్ చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతో పాటుగా బాధ్య తలు కూడా తీసుకోవాలన్నారు.

రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలో రూ. 7కోట్ల పరిహారాన్ని అందించామన్నారు. కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనన్, బిఐఎస్ జేడి రమా కాంత్, సివిల్ సప్లైస్ అధికారులు ప్రసాద్, పాపారావు, లక్ష్మీ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రైతన్నలకు మేలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి

**తాడేపల్లి:** సీఎం చంద్రబాబు పాలనలో రైతన్నలకు మేలు జరుగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు.

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. వ్యవసాయాన్ని, రైతులను






గాలికొదిలేశాడన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించాడన్నారు. అధిక విద్యుత్ ఛార్జీలు భారంతో వ్యవసాయ పెట్టుబడులు భారీగా పెరిగిపోయాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో జగన్ పాలనలో ఎందరో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. సీఎం చంద్రబాబు అధికారం లోకి రాగానే వ్యవసాయానికి మోటార్లు బిగించే కార్యక్రమాన్ని అడ్డుకున్నారన్నారు.

జగన్ రెడ్డి తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుశారని మంత్రి తెలిపారు. రైతులకు మేలు కలిగేలా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్నిచేపట్టారన్నారు. వ్యవసాయంలో సాంకేతికతకు ప్రాధాన్యమిస్తూ, డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామన్నారు.

వ్యవసాయ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నా మని, ఇందులో భాగంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రకృతి సేద్యానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు.

### కష్టపడిన వారికే అందలం

గడిచిన 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వం రైతు సమస్యలపై మర్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అలుపెరగని పోరాటం చేశారని మంత్రి సవిత కొనియాడారు. జిల్లాల్లో పర్యటించి రైతుల పడుతున్న కష్టాలపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. పార్టీలో కష్టపడే వారికి చంద్రబాబు, లోకేశ్ ఎప్పుడు ప్రాధాన్యం ఇస్తుంటారని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా రైతు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన శ్రీనివాస రెడ్డికి చంద్రబాబు ప్రభుత్వం గురుతర బాధ్యతలు అప్పగించిందంటూ ఆయన మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ నాయకులు వర్ల రామయ్య, పీతల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌స్టార్ కోసం అర్జున్‌తో రేవంత్ పోటీ

- ఇప్పుడు తెలంగాణలో రేవంతే పెద్ద నటుడు
- రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కూడా నటిస్తున్నారు
- తమిళ నాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై వ్యంగ్యాస్త్రాలు

**ఢిల్లీ:** "తెలంగాణలో సూపర్‌స్టార్ కోసం సీఎం రేవంత్‌రెడ్డి హీరో అల్లు అర్జున్‌తో పోటీ పడుతున్నారు. అసలు ఇప్పుడు ఆయనే అక్కడ పెద్ద నటుడు" అని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

జాతీయ మీడియాతో మాట్లాడిన అన్నామలై.. సంధ్య థియేటర్ ఘటనలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరు సరైంది కాదని, ఆయనెక్కడా తటస్థత ప్రదర్శించలేదని విమర్శించారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కూడా నటిస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో ప్రధాన నటుడు ఆయనేనని చురక అంటించారు. సంధ్య థియేటర్ ఘటన రాజకీయ రంగు పులుముకుందని, ఒకరిని బలిపశువును చేయడం, వేధించడం సరికాదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం పట్ల అన్నామలై హర్షం వ్యక్తం చేశారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 25, డిసెంబర్ 2024



## ఏపీ-టోయామా అవగాహన ఒప్పందం పునరుద్ధరణ

అమరావతి, మహానాడు: జపాన్‌లోని టోయామా ప్రాంతానికి చెందిన గవర్నర్ హచిరో నిట్టా నేతృత్వంలోని 14 మంది సభ్యుల బృందం ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించింది. ఈ బృందం మంగళగిరి ఎపీపీ ఐఐసీలో ఇరు ప్రాంతాల మధ్య ఒక కొత్త అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసింది. 2015లో ప్రారంభమైన ఈ సహకార సంబంధాలను మరింత పటిష్ఠం చేసే దిశగా ఈ ఒప్పందం రూపొందించారు.

ఈ అవగాహన ఒప్పందం అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ యువరాజ్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 25కి పైగా జపాన్ కంపెనీలు ఒకే ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.

భారతదేశంలోనే ఇది అతిపెద్ద జపనీస్ పారిశ్రామిక కేంద్రాలలో ఒకటని, ముఖ్యంగా ఔషధ తయారీ రంగంలో జపాన్ కంపెనీల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. టోయామా గవర్నర్ నిట్టా మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్ల పాటు తాను ఈ పదవిలో కొనసాగనున్నట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక జపనీస్ జెన్ గార్డెన్ ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాల మధ్య సహకారం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఏఐ), ఔషధ తయారీ, రక్షణ రంగాల్లో ఉమ్మడి పని బృందాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో జపనీస్ భాషా పాఠశాలలను ప్రారంభించే అంశంపై చర్చించారు. ఈ ఒప్పందంలోని అంశాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఇరు పక్షాలు ప్రత్యేక కార్యనిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేయనున్నాయి.

## అగ్రిగోల్డ్ బాధితులకు సకాలంలో న్యాయం

● సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



అమరావతి, మహానాడు: రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులకు సకాలంలో తగిన న్యాయం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అగ్రిగోల్డ్ ఆస్తులపై అధికారులతో సీఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు పోగొట్టుకున్న ఆస్తులను సకాలంలో వారికి తిరిగి చేర్చే విధంగా వివిధ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎపి సిఐడి, తదితర విభాగాల అధికారులను సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.

ఈ సమావేశంలో సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ అగ్రిగోల్డ్ మోసానికి సంబంధించి మొత్తం 23 జీవోలను విడుదల చేశామని తెలిపారు. ఈ కేసు తొమ్మిది రాష్ట్రాలతో ముడిపడి ఉందని ఈకంపెనీ అన్ని రాష్ట్రాల్లో కలిపి 19లక్షల 18వేల 865 మంది డిపాజిట్ దార్ల నుండి మొత్తం సుమారు 6వేల 380 కోట్ల రూ.ల వరకూ వసూలు చేసి డిపాజిట్ దార్లను మోసానికి గురిచేసిందని వివరించారు. ఈ కేసును వేగవంతంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు.

ఈ సమావేశంలో ఏపీ ఐఐసీ వీసీ అండ్ ఎండి అభిషిక్త్ కిషోర్, న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభా దేవి,హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్‌గా డీజీపీ ద్వారకా తిరుమల రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది మన మీడియాలో రాదు!

మనది ప్రధానంగా వ్యవసాయ దేశం. ప్రపంచంలోని 750 కోట్ల జనాభాలో 130 కోట్ల జనాభా మన దేశంలోనే ఉన్నది. అందువల్ల మన ప్రజల ఆహార అవసరాలు మనమే తీర్చుకోవాలి. దీనికై నిరంతరం వ్యవసాయ ఉత్పాదకత పెంచుకుంటూ పోవలసిందే.



ఏటికేటికీ తగ్గుతున్న జలవనరులు, నీటి లభ్యత, రియల్ ఎస్టేట్‌కు మారతున్న సారవంతమైన వ్యవసాయ భూములు వంటి సవాళ్ళను ఎదుర్కొంటూ వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం కత్తిమీద సామే. అటువంటి పరిస్థితులలో సమగ్ర/సమతుల్య ఎరువుల వాడకం ఒక ముఖ్యమైన అంశం. రసాయనిక ఎరువుల వాడకం లేని వ్యవసాయాన్ని ఊహించలేం.

ఈ ఎరువులలో ప్రధానమైనవి:

యూరియా (UREA).,

సూపర్ ఫాస్ఫేట్ (SSP).,

పొటాష్ (MOP)పై 3 ఎరువులు లేనిదే పంటలు పండించలేం. ఆ ఎరువుల ఉత్పత్తి మన దేశంలో చాలినంత లేకపోవడంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఆ విధంగా రైతుల కోసం దిగుమతి చేసుకున్న యూరియా 2004-2014 మధ్య UPA హయాంలో రైతులకు చేరకుండా వ్యాగన్లు వ్యాగన్లే నేరుగా పెద్ద రసాయన పరిశ్రమలకు చేరిపోయేది. ఇక్కడ మాత్రం యూరియా అందక రైతులు రోజుల తరబడి యూరియా కోసం క్యూలైన్లలో నిలబడి చివరకు పోలీసుకాల్పులకు కూడా గురి అయ్యేవారు.

మోడీజీ 2014 తర్వాత రైతుల కోసం మనం కొనుగోలు చేసే యూరియా ఖచ్చితంగా Neem_Quoted UREA మాత్రమే అయి ఉండాలని ఖచ్చితంగా నిబంధన అమలు చేశారు. ఈ వేపపూత యూరియా రసాయన అవసరాలకు పనికి రాదు, అందువల్ల పక్కదారి పట్టే అవకాశమే లేదు.అదీగాక వేపపూత వల్ల వినియోగ సామర్థ్యం కూడా పెరుగుతుంది. చీడపీడల సమస్య కూడా కొంతవరకు తగ్గుతుంది.

ఇక పోతే రెండవ ఎరువు సూపర్‌బిపాస్ఫేట్: ఇది అన్ని పంటలకు అతి ముఖ్యమైన ఎరువు. కారణం దీనిలో భాస్వరం తోపాటు సల్ఫర్, కాల్షియం మరియు ఇతర మైక్రో న్యూట్రియంట్స్ కూడా ఉంటాయి.

ప్రస్తుతం మనం దీనికోసమని ఒక బస్తా 1200/- పెట్టి DAP వాడుతున్నాం.,

అలా కాకుండా SSP బాగా అందుబాటులోకి వస్తే బస్తా 300/- కే దొరుకుతుంది. పంటను బట్టి ఎకరాకు 3 నంచి 5 బస్తాలు ప్రతి పంటకూ ఖచ్చితంగా వాడాల్సిందే.

ఈ ఎరువును కూడా మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. గనులలో లభించే Phosphate_Rock నుంచి ఈ ఎరువును తయారు చేస్తారు.

ఈ రాక్ ఫాస్ఫేట్ గనులు జోర్డాన్ దేశంలో ఎక్కువగా ఉన్నాయి. మోడీజీ జోర్డాన్ రాజుకు "మేము మీనుండే రాక్ ఫాస్ఫేట్‌ను కొనుగోలు చేస్తాము.

మా మార్కెట్ పరిమాణం ఇంత, మా మార్కెట్‌ను వదులుకుంటే మీరు నష్టపోయేది ఇంత.." అని లెక్కలు చెప్పి, తక్కువ రేటుకే రాక్ ఫాస్ఫేట్ సరఫరాకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఇవన్నీ పచ్చి నిజాలు. భారతీయ రైతుల కోసం మోదీజీ మస్తిష్కం నుంచి ఆవిర్భవించిన ఈ వివరాలేవీ మన భారతీయ మీడియాలో భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. మేధావులమని చెప్పుకునే మేతావులూ మాట్లాడరు. కానీ ఇవి రైతుల కళ్లెదుట కనిపిస్తున్న పచ్చి నిజాలు.

- సిహెచ్.నాగార్జున

## కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

◆ అంబేద్కర్‌పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన నిరసన ర్యాలీని ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భట్టి



ఖమ్మం: భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రపతి రద్దు చేయాలి. రాజ్యాంగం అంటే ఏ కొద్ది మంది దళితులు బలహీనవర్గాలు పేదవారికి సంబంధించినది కాదు.ప్రతి ఒక్కరి కి సంబంధించినది. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు, మహిళలకు ఆస్తిలో హక్కు, ఈ దేశ వనరులు, సంపద సమానంగా పంచబడాలని రాజ్యాంగం చెప్పింది.

రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు రాజ్యాంగాన్ని బలహీనపరచాలని బిజెపి భావిస్తుంది. ఈ అంశాన్ని గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారు.

ఆయన చెప్పిందే నిజం అన్నట్టు తాజాగా పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమాన పరుస్తూ వ్యాఖ్యలు చేశారని తెలిపారు.

## ఇంతకూ.. తప్పెవరిది పుష్పా?

◆ వందలకోట్ల సినిమాకు టికెట్ రేటు పెంచిన పాలకులదా?

◆ వ్యవస్థను, పోలీసు-రాజకీయ నేతలను వివస్త్రను చేసిన సినిమాదా?

◆ ఆ సినిమాను ఓసారి అసెంబ్లీలో వేసుకుని చూడండి నాయకా..

(ఆర్పీ)

సినిమా ఇండస్ట్రీ చెప్తున్న హై బడ్జెట్ అంటే ఏమిటి?.. దోపిడీ ఎలా చేస్తున్నారో!..,, ఒక్క సారి ఆలోచన చేయండి.

హీరో కి ఇచ్చే రెమ్యూనరేషన్ 300 కోట్లు!

దర్శకుడి రెమ్యూనరేషన్ 100 కోట్లు?

మ్యూజిక్ డైరెక్టర్ రెమ్యూనరేషన్ 10 కోట్లు!.ఎలా?

ఇలా ఎవరికి,నచ్చినట్టు వాళ్ళు లెక్కలు వేసుకుని

భారీ బడ్జెట్ పేరుతో,దోచుకోవడం కాదా?

అసలు ఇక్కడ ప్రోడక్ట్ వేల్యూ కొలవడానికి ప్రమాణికత ఏదీ?

వాళ్ళుఅడిగారు..మీరు పర్మిషన్స్, GOలు ఇచ్చేస్తున్నారు? తప్పు ఎవరిది?

ఈ పర్మిషన్స్, G Oల జారీ వెనుక అవినీతి జరగడం లేదని చెప్పగలరా?

అసలు వాళ్ళు సినిమా తీశారు సరే,.అది గవర్నమెంట్ కి సంబంధం ఏమిటి?

సినిమా నిర్మాణ ఖర్చు విషయంపై ప్రభుత్వానికి ఎటువంటి జోక్యంఉండదు

అటువంటి సినిమాపై ప్రోత్సహకాల పేరుతో మీరు GOలు ఇచ్చి రేట్లు పెంచుకోవడానికి, అవకాశం ఇవ్వడం అంటే ప్రభుత్వం కూడా అవినీతి లో పాలుపంచుకోవడం కాదా? మీరు ప్రజల తరుపున ఉండాల్సింది పోయి,గుడ్డిగా GOలు ఇవ్వడం ఏమిటి?.

సినిమా బాగుంది,సామాజిక స్పృహ తో సినిమా తీశారు అని భావిస్తే, గవర్నమెంట్ పరిధిలో ఉన్న టాక్స్ రాయితీలు ఇవ్వచ్చు. అంతేగాని మీ పరిధిలో లేని, హద్దు అదుపూ, లెక్కలు లేని కమర్షియల్ సినిమాకు, ఇష్టమొచ్చిన రేట్లకు



టికెట్ అమ్ముకోమని మీరు GOలు ఇవ్వడం అంటే, ప్రజలను దోచుకోవడం!

ఇది ఏరకమైన ప్రోత్సహకం?.ప్రభువులు చెప్పాలి. ఒక అభాగ్యురాలి మరణం,ఒక పిల్లవాడు బతకడానికి చేస్తున్న పోరాటం...మీరు ఇచ్చిన GO ఫలితం..

మీరు కనుక నిజమైన ప్రజా సేవకులు,ప్రజల శ్రేయస్సు కోరే వ్యవస్థలను నడిపిస్తున్నాము అని మీరు భావిస్తే, ఏ రాజ్యాంగాన్ని అయితే మీరు దైవంలా భావించి అతఃత్రికరణ శుద్ధితో ప్రమాణం చేసి ఏ ప్రజల ఆకాంక్షలను, శ్రేయస్సును నెరవేర్చడానికి మీరు చట్ట సభలు నిర్వహిస్తున్నారో, అదే శాసనసభలో మీ,మీ అధికార, రాజకీయ అంతరాలు పక్కన పెట్టి, ప్రజల్లో ఇంతటి చర్చకు దారి తీసిన సినిమాను ఒక్కసారి చూడండి.

మీ రాజకీయ నాయకులను,వ్యవస్థలను ఎంత హీనంగా చూపించి, ప్రజల దృష్టిలో మిమ్మల్ని వివస్త్రలను చేసాడో అర్థమౌతుంది. మీకు నిజమైన ఆత్మగౌరవం, విజ్ఞత ఉంటే, .మీ రాజకీయ అంతరాలు పక్కన పెట్టండి. సరైన నిర్ణయాలు తీసుకోండి.లేదంటే సమాజం దృష్టిలో సినిమాలో చూపించిన "దృశ్యాలు" నిజం అయ్యే అవకాశం ఉంది.

### పటిష్ఠంగా క్రైమ్ అండ్ క్రిమినల్

## ట్రాకింగ్ అండ్ నెట్‌వర్కు అమలు

◆ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



అమరావతి, మహానాడు: రాష్ట్రంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ (సీసీటీఎన్ఎస్)ను పటిష్ఠంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్, ఇంటర్ ఆపరెబల్ క్రిమినల్ జస్టిస్ సిష్టమ్(ఐసీజేఎస్)లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి అపెక్సు కమిటీ సమావేశాలు సీఎస్ అధ్యక్షతన జరిగాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాలకు లోబడి అవసరమైన సాప్టువేర్ పరికరాలు, ఇతర భద్రతాపరమైన పరికరాలను కొనుగోలు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అంతేగాక వాటిని ప్రొక్యూర్ చేసే ముందు సాంకేతిక కమిటీ పరిశీలన చేశాక వారి సూచనలకు లోబడి మాత్రమే వాటిని సమకూర్చు కోవాలని స్పష్టం చేశారు.

వచ్చే జనవరి 31న సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరగనుందని ఆ సమావేశంలో సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టు పటిష్ఠ అమలు, దానికి కేంద్రం నుండి కావాల్సిన మరింత తోడ్పాటు తదితర అంశాలపై రాష్ట్రం తరుపున ప్రస్తావిద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ డిజిపి ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు చెప్పారు. ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించిన స్టేట్ కార్యాచరణ ప్రణాళికను కేంద్రానికి పంపాలని సూచించారు. ఈ ప్రాజెక్టు అమలులో కేంద్ర హోంశాఖ నియమ నిబంధనలు, మార్గదర్శాకాలను తప్పక పాటించాలని సిఎస్ పోలీస్ శాఖకు స్పష్టం చేశారు.

అంతకు ముందు సీసీటీఎన్ఎస్ నోడల్ అధికారి, విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీసీటీఎన్ఎస్, ఐసీజెఎస్ ప్రాజెక్టుల అమలు గురించి వివరించారు. సీసీటీఎన్ఎస్, ఐసీజెఎస్ ప్రాజెక్టుల అమలుకు సంబంధించి రాష్ట్రం నుండి 238 కోట్ల రూ.ల అంచనాతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు కార్యాచరణ ప్రణాళికను సమర్పించగా 88 కోట్ల రూ.లు మంజూరు అయ్యాయని ఈనిధులతో వివిధ భద్రతాపరమైన, సాంకేతిక, సాప్ట్ వేర్ సంబంధింత పరికరాలను సమకూర్చుకోనున్నట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఏపీలో 2012లో ప్రారంభమైందని, వివిధ ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీలకు డేటా షేరింగ్ ఉంటుందన్నారు. సీసీటీఎన్ఎస్ ద్వారా స్టేట్ డేటా బేస్ ను నేషనల్ డేటా సెంటర్‌తో అనుసంధానించి భద్రపర్చడం, ఎఫ్ఐఆర్, చార్జి షీట్లు, కోర్టు డాక్యుమెంట్లు, అరెస్టు రికార్డులు వంటివి సీసీటీఎన్ఎస్ లో ఎంట్రీ చేయడం, రియల్ టైం అప్‌డేట్స్ వంటివి నిర్వహించనున్నట్టు తెలిపారు. అంతేగాక యాంటిజంట్ వెరిఫికేషన్, జాబ్ వెరిఫికేషన్, పాస్ పోర్టు వెరిఫికేషన్, తరచూ నేరాలకు పాల్పడేవారిని గుర్తించడం, గుర్తు తెలియని శవాలతో మిస్సింగ్ వ్యక్తులతో పోల్చి చూడడం, క్రైమ్ అండ్ క్రిమినల్ ఎనలటిక్స్, ఏపీ కాప్స్ మొబైల్ యాప్ ద్వారా ఆన్‌స్పాట్ యాంటిసిడెంట్ వెరిఫికేషన్, రోడ్డు ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్లను గుర్తించడం వంటివి ఈ సీసీటీఎన్ఎస్ ద్వారా నిర్వహించనున్నట్టు రాజశేఖర్ బాబు వివరించారు.

కాగా, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేసే క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ ప్రాజెక్టు అమలుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో సిఎస్ అధ్యక్షునిగా డీజీపీ, హోం శాఖ ముఖ్య కార్యదర్శులు కో-చైర్మన్లుగా, ఆర్థిక, ఐటి శాఖల కార్యదర్శులు, అదనపు డిజి సిఐడి, అదనపు డిజి టెక్నికల్ సర్వీసెస్, సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టు ఐజి, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, ఎన్ఐసి, బిఎస్ఎన్ఎల్ విభాగాల ప్రతినిధులు సభ్యులుగా రాష్ట్ర స్థాయిలో అపెక్సు కమిటీ పనిచేస్తుంది.

ఈ కమిటీ ప్రధానంగా ఈప్రాజెక్టు ప్రగతి, నిధుల వినియోగం, పాలసీ విధానాలు, మార్గదర్శకాలు అమలు, నిధుల వినియోగానికి తగిన ఆమోదం ఇవ్వడం అంశాలపై ఎప్పటి కప్పుడు సమీక్షిస్తుందు. అదే విధంగా డిజిపి అధ్యక్షతన అదనపు డిజిపి సిఐడి కో-చైర్మన్‌గా, సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టు నోడలు అధికారైన ఐజి, అదనపు డిజిలు టెక్నికల్ సర్వీసెస్, పిఅండ్ ఎల్, హోం, ఆర్థిక శాఖల ప్రత్యేక కార్యదర్శులు, ఆర్థిక, ఐటీ శాఖల కార్యదర్శులు, ఎన్సిఆర్బి, ఎన్ఐసి,స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ ప్రతినిధులు సభ్యులుగా రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఎంపవర్డ్ కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీ ప్రధానంగా కాంపొనెంట్ వారీగా నిధులు కేటాయింపు, బిజినెస్ ప్రాసెస్ రీ ఇంజనీరింగ్‌కు సంబంధించిన అనుమతులు, ప్రాజెక్టు ప్రగతి సమీక్ష, తగిన శిక్షణా కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తుంది.

ఈ సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభా దేవి, సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండి అభిషిక్త్ కిషోర్,హోం,ఆర్థిక శాఖల ప్రత్యేక కార్యదర్శులు విజయకుమార్, కె.ఆదినారాయణ పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఎన్సిఆర్బి తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 25, డిసెంబర్ 2024





## పేదల భూములు కొట్టేసిన 'పెద్దిరెడ్డి' అనుచరులు!

- ముంపు పరిహారంలో దోపిడీ బయటకు రాకుండా అంబటి, అనంత్ బాబుకు ముడుపులు
- టీడీపీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు

మంగళగిరి, మహానాడు: చిత్తూరు జిల్లా, పుంగనూరు మున్సిపాలిటీ మెలిపట్ల గ్రామానికి చెందిన ఎస్. షమీవుల్లా విజ్ఞప్తి చేస్తూ.. తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిపై పెద్దిరెడ్డి అనుచరుల కన్నుపడిందని.. వారికి అధికారులు సహకరిస్తూ.. తమ భూమి రికార్డులు మార్చాని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన తుంగా రమాదేవి విజ్ఞప్తి చేస్తూ.. పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, అతని అనుచరుడు శ్రీపాదరాజు, ఎమ్మార్వో పి. వెంకటరాయులు, జె మోహన్ లు కలిసి తమ భూమికి అక్రమ డాక్యూమెంట్ లు సృష్టించి అన్యాయంగా కొట్టేశారని.. దీనిపై గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని. తమ భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారణ జరిపి వారిపై చర్యలు తో విచారణ చేపట్టాలని దేవీపట్నం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మట్టా మోహర్ బాబా గౌడు నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు జిల్లా కౌతాళంకు చెందిన వల్లూరి అడివప్ప విజ్ఞప్తి చేస్తూ..గతంలో మంచినీటి ట్యాంకు కోసం రూ. 12 కోట్లు ఖర్చు పెట్టి ఎస్ఎస్‌సీ ట్యాంక్ నిర్మించినా తుంగభద్ర నుండి సరైన పైప్ లైన్ వ్యవస్థ లేకపోవడంతో నీటిని నిల్వ చేయలేకపోతున్నారని.. పైప్ లైన్ నిర్మాణం చేపట్టి నీటిని నిల్వ చేస్తే.. 15 గ్రామాలకు తాగునీటి కష్టాలు తీరుతాయని నేతలకు విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తెల్లాబాడుకు చెందిన గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ గ్రామంలోని ప్రధాన రహదారిని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా రని ఆ అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి సగంలో ఆగి పోయిన రోడ్డునిర్మాణం పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తెల్లాబాడుకు చెందిన చలిచమ శంకరావు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో వీఆర్వో అక్రమంగా తమ భూమిని మరొకరి పేరుపైకి మార్చారని దానిపై నిలదీస్తే.. దిక్కున్న చోటకు వెళ్లి చెప్పుకోమంటున్నాడని తమ అర్జీని పరిశీలించి తమకు న్యాయం చేసి ఆ వీర్వోపై చర్యలు తీసుకోవాలని కోరారు.







తీసుకోవాలని ఆమె వాపోయారు. అలాగే గత 80 ఏళ్ళ నుండి తాము షాపు పెట్టుకుని జీవిస్తుండగా గత ప్రభుత్వంలో తమ షాపును అక్రమంగా కూల్చారని దీనిపై కోర్టుకు వెళ్లగా తమకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చినా మున్సిపల్ కమిషనర్ పి. మధుసూధన్ రెడ్డి అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాడని.. మరొకరికి ఆ ప్లేస్‌లో షాపులు కట్టుకోవడానికి పర్మిషన్ ఇస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

- దేవీపట్నం మండలం గుబ్బలంపాలెం ముంపు గ్రామంలో గిరిజనుల భూములకు నకిలీ పట్టాలు సృష్టించి వందల కోట్ల పరిహారం వైసీపీ దళారులు కొట్టేశారని.. దీనిలో దండంగి గ్రామానికి చెందిన కోమలి కిషోర్ సత్యనారాయణ, పెద్దబ్బులు, మాజీ జెడ్పీటీసీ మట్టారాణి భర్త రాంబాబు, ముంద్రు మధుసూధనరావులు ప్రధాన పాత్రదారులని ఈ దోపిడీపై అప్పటి కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ విచారణ చేపట్టి దోపిడీ నిజమేనని తేల్చగా.. దోపిడీ దారులు నాటి మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ అనంత్ బాబు, అప్పటి ఎమ్మెల్యే నాగపల్లి ధనలక్ష్మికు పెద్దమొత్తంలో ముడుపులు కట్టబెట్టి దోపిడీని బయటకు రాకుండా చేశారని.. దాదాపు రూ. 800 కోట్లకు పైనే దోపిడి ఉంటుందని.. దీనిపై సీబీఐ
- ప్రకాశం జిల్లా దర్శి మండలం శేషం వారి పాలెం గ్రామానికి చెందిన నానబాల అంకయ్య విజ్ఞప్తి చేస్తూ..2019 లో దేవరం పంచాయతీలో తాను సీసీ రోడ్ వర్క్ చేశానని దానికి సంబంధించిన బిల్లులు నేటికి రాలేదని దయ చేసి తనకు రావాలసిన బిల్లులు ఇప్పించాలని కోరారు.
- వైద్య ఆరోగ్య శాఖలో 2002లో నియమించడి గత 22 ఏళ్ళుగా కాంట్రాక్ట్ విధానంలో విలేజ్ హెల్త్ అసిస్టెంట్స్‌గా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఉద్యోగాల్లో నుండి తొలగించిన తమను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకొని తమను పర్మినెంట్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



## డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసులో అనుమానితుడు దొరికాడోచ్

- బంటుమిల్లిలో చిక్కాడు

(బహదూర్)

డెడ్ బాడీ డోర్ డెలివరీ కేసులో సెల్‌ఫోన్లు... సిమ్ కార్డులు మార్చినా.. సెల్‌ఫోన్ టెక్నాలజీతో అదృశ్యమైన అనుమానితుడు పోలీసులకు దొరికిపోయాడు. కృష్ణాజిల్లా బంటుమిల్లిలో చిక్కాడు. ప్రస్తుతం భీమవరం పోలీసుల అదుపులో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.

### మనోడు మామూలోడు కాదు

ప్రధాన నిందితుడిగా అనుమానిస్తున్న తిరుమాని శ్రీధర్ వర్మకు ఏకంగా మూడుపేర్లు, సిద్ధార్థ వర్మ, సుధీర్ వర్మ, శ్రీధర్ వర్మ. ముగ్గురు భార్యలు ఉన్నారు. ఇసుక లంక గ్రామానికి చెందిన రాణి తొలి భార్య. ఆమెకు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. రెండవ భార్య యండగండి గ్రామానికి చెందిన రేవతి. ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. పిల్లలు లేరు. ఈ సాగి తులసీ చెల్లి. ఇక మూడో భార్య వెంకట లక్ష్మీ. ఆమెకు పదేళ్ల బిడ్డ ఉంది. ప్రస్తుతం కాళ గ్రామంలో పోలీసు స్టేషన్ ఎదుట ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. రెండో భార్య రేవతికి అక్క సాగి తులసితో ఆస్తి కోసం తగాదా ఏర్పడింది. తులసిని బెదిరించి ఆస్తి లాక్కునేందుకు పక్కా స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలో రోజు వారీ కూలీలు పర్లయ్య, రాజుకు పని ఇప్పిస్తానని శ్రీధర్ తీసుకువెళ్లాడు. రాజుకు కుటుంబ సభ్యులు ఉండటంతో అతడిని హత్య చేస్తే పెద్ద గొడవ అవుతుందని అనామకుడు పర్లయ్యను లేపేసి, తులసి ఇంటికి పార్శిల్‌గా పంపించాడని, శవపేటికను తెరచి పర్లయ్య మృతదేహాన్ని చూపించాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

### ఎలా తప్పించుకున్నాడు?

కాళ్ల పోలీసు స్టేషన్ ఎదుటి ఇంట్లోనే మూడో భార్య వెంకటలక్ష్మీతో అద్దెకు ఉంటున్నాడు. ఇక యండగండిలో తన మామ రంగరాజుకు మూడు ఎకరాల భూమి , భవనం ఇతర ఆస్తులు ఉన్నాయి. వీటి మీద కన్నేశాడు. వదిన తులసిని



మావయ్య ఇంటికి దూరం చేశాడు. పర్లయ్య మృతదేహాన్ని శవపేటికలో తులసి ఇంటికి పంపించాడు. తానే శవ పేటికను తెరిచాడు. ఈ హత్య కేసు.. అలాగే ఆ లేఖ ప్రకారం డబ్బులు కట్టక తప్పదని బెదిరించాడు.

ఈ ఉపద్రవం నుంచి తప్పించుకోవటానికి దస్తావేజులు సిద్ధం చేసి సంతకాలు పెట్టించే ప్రయత్నం చేశాడు. ఈ స్థితిలో తులసీ బాత్ రూమ్ కు వెళ్లి ఇక్కడ జరుగుతున్న తంతును బంధువులకు తెలిపింది. ఇక బంధువుల రాకతో.. ఈ వ్యవహారం పోలీసులకు చేరుతోందని గుర్తించిన ఈ అనుమానితుడు కారులో పారిపోయాడు.

ఇప్పటి వరకు టెక్నాలజీని ఉపయోగించి అనేక సిమ్‌లు మార్చి మాయమయ్యాడు. శ్రీధర్ వర్మ మూడో భార్య ఇంట్లో మరో శవపేటిక, పార్శిల్ కవర్లు దొరకటంతో.. పోలీసులు అప్రమత్తం అయ్యారు. అతడి సొంతూరు మల్లంపల్లికి వెళ్లారు. అంతే శ్రీధర్ వర్మ బంటుమిల్లిలో దొరికాడు. ఇక . మూడో భార్య వెంకట లక్ష్మిని కూడ మరో ప్రధాన నిందితురాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

## ప్రజా ప్రతినిధుల పెండింగ్ బిల్లుల విడుదలపై యోచన

- పెండింగ్ బిల్లులు సుమారు 1,300 కోట్ల రూపాయలు
- బిల్లుల పెండింగ్‌కు కారణమైన బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్: 10 లక్షలలోపు పెండింగ్‌లో ఉన్న ప్రజా ప్రతినిధుల బిల్లుల విడుదలకు ఆలోచన చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు వంటి ప్రజా ప్రతినిధులు 7-12-2023 నాటికి చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు సుమారు 1,300 కోట్ల వరకు ఉన్నాయని తెలిపారు. ఇందులో 10 లక్షలు లోపు బకాయిల విలువ సుమారు 400 కోట్ల వరకు ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను సీఎం రేవంత్ రెడ్డి తో పాటు తాను గమనించి 10 లక్షల లోపు ఉన్న బకాయిలను త్వరలో



విడుదల చేయాలని ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు.

గత ప్రభుత్వ పెద్దలు స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులతో పనులు చేయించి బిల్లులు పెండింగ్లో పెట్టారని, వారిని వీధులపాలు చేశారని తెలిపారు. ప్రజా ప్రతినిధుల ఇబ్బందులకు కారణమైన టిఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లుల కోసం రోడ్లపైకి వస్తాం, ధర్నాలు చేస్తామని ప్రకటనలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధుల పెండింగ్ బిల్లుల గురించి బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అన్నారు.

## నాపరాతి పరిశ్రమ సమస్యలను పరిష్కరించాలని మంత్రి కొల్లు రవీంద్రను కోరిన మంత్రి బీసీ జనార్దన్

అమరావతి, మహానాడు: నాపరాతి పరిశ్రమ, గనుల యజ మానులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కొల్లు రవీంద్రను కలిసి రాష్ట్ర రోడ్లు, భవననాలు, పెట్టు బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వయంగా వివరించారు.

నాపరాతి పరిశ్రమకు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సచివాలయంలోని గనులు, భూగర్భ వనరుల శాఖ ఛాంబర్ లో ఇరువురు మంత్రులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరువురు మంత్రులతో పాటు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, నాపరాతి గనుల యజమానులు పాల్గొన్నారు.

బనగానపల్లె నియోజకవర్గం, చుట్టూ పక్కల ప్రాంతాల్లో నాపరాతి గనులకు సంబంధించి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ రెడ్డి.. కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా వారం రోజులుగా బందార్లపల్లె క్రాస్ రోడ్డులో గనుల యజమానులు, కార్మికులు నిరసన దీక్షలు చేస్తున్న విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. నేడు ప్రభుత్వం విధిస్తున్న కన్సిడరేషన్ తో గనుల యజమానులతో పాటు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి తలెత్తుందని వినతిపత్రం అందించారు.



నాపరాతి గనుల యజమానులు, కార్మికుల సమస్యలు, ఆర్థిక ఇబ్బందులను ప్రత్యేకంగా తీసుకుని పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. ఈ సమస్యకు సంబంధించి అన్ని వివరాలను ఉన్నతాధికారులతో చర్చించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పర్యావరణ అనుమతులకు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## వాజ్ పేయి ఒక వ్యక్తి కాదు.. ఒక చరిత్ర

- ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకోపన్యాసంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: వాజ్‌పేయి జయంత్యుత్సవాలను ఏడాదిపాటు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది. వాజ్ పేయి జీవితంలో.. నేటి యువతరం, రేపటి తరం నేర్చుకోవాల్సింది. ఆయన స్ఫూర్తిగా ముందుకెళ్లాల్సింది ఎంతో ఉంది.

నేను విద్యార్థిగా ఉన్నప్పుడు.. చిన్న బ్యాగ్ తీసుకుని పార్టీ




కార్యాలయం చేయాను. ఏ జాతీయ నాయకుడు వచ్చినా వారిని రైల్వేస్టేషన్లో రిసీవ్ చేసుకోవడం, వారికి వీడ్కోలు తెలపడం, వారికి సహాయక్ గా ఉ న్నాను.


వాజ్‌పేయి ప్రధాని అయ్యేంతవరకు.. వారు వచ్చినప్పటి నుంచి తిరిగి విమానం ఎక్కేంతవరకు నేను చూసుకునే అవకాశం దొరికేది. ఉదయాన్నే పేపర్లు ఇవ్వడం, వారి భోజన వ్యవస్థ చూసుకోవడం వంటివెన్నో చూశాం.

కానీ వారు ఏనాడూ ఎవరినీ విసుక్కోలేదు.

చిన్న చిన్న సభలనుంచి మొదలుపెట్టి.. ఏపీ, తెలంగాణలో వాజ్ పేయి తిరగని జిల్లాలేదు. పెద్ద పట్టణం లేదు. వరంగల్, గుంటూరు, రాజమండ్రి వంటి నగరాలకైతే చాలా సార్లు వచ్చారు. వారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నేను బీజేవైఎం జాతీయ అధ్యక్షుడిగా ఉన్నాను. ఈ సందర్భంగా వారితో తరచూ కలిసే వాడిని. ఉగ్రవాద వ్యతిరేక సదస్సును ఢిల్లీలో నిర్వహించాలనుకున్నప్పుడు విజ్ఞాన్ భవన్ వేదికగా.. పార్టీ జెండాతో జరిగే జరిగిన ఏకైక సదస్సుకు ప్రత్యేకంగా జీవో ఇచ్చారు. ఆ తర్వాత ఏనాడూ పార్టీ కార్యక్రమాలు అక్కడ జరగలేదు.

వారి మాటలు వినడానికి ఎక్కడెక్కడినుంచే వచ్చేవారు.

నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప నాయకుడు




వారు. పార్లమెంటులో విశ్వాస తీర్మానం.. సందర్భంగా ఒక్క ఓటు తక్కువగా ఉన్న సందర్భంలోనూ విలువలను వదులుకోక.. ప్రధాని పదవిని వదులుకున్న మహామనిషి వాజ్ పేయి. వాజ్ పేయి ఒక వ్యక్తి కాదు. వారు ఒక చరిత్ర.

ఎమర్జెన్సీ సమయంలో మీసా కేసులో జైల్లో ఉన్నప్పుడు. జనతాపార్టీలో విలీనం చేసేందుకు ఏమాత్రం ఆలోచించలేదు. వారి దృష్టిలో నేషన్ ఫస్ట్, పార్టీ నెక్ట్స్, పర్సన్ లాస్ట్. ప్రజాస్వామ్యం పునరుద్ధరణ జరగాలన్న లక్ష్యంతో జనతాపార్టీలో జనసంఘ్ నువిలీనం చేశారు.అది దేశం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల వారికున్న అంకితభావానికి నిదర్శనం.

వారు మాట్లాడుతుంటే.. అన్ని పార్టీల నాయకులు శ్రద్ధగా వినేవారు. అందుకే వాజ్ పేయి గారి జీవితం భవిష్యత్ తరాలకు ఓ డిక్షనరీలాంటిది. రానున్న రోజుల్లో.. వాజ్ పేయి కవితలను పుస్తకాల రూపంలో అందించడం మొదలుకుని.. కవి సమ్మేళనాలు నిర్వహించడం ద్వారా యువతలో ఆసక్తిని రేకెత్తించాలని.. ఏబీవీ ఫౌండేషన్ వారిని కోరుతున్నాను.

విదేశాంగ నేతగా ఉన్న సమయంలో ఐక్యరాజ్యసమితి సమావేశంలో మొదటిసారి హిందీలో మాట్లాడిన వ్యక్తి వాజ్ పేయి భరతమాత ముద్దుబిడ్డ వారు. పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు.. భారతదేశ ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించారు. నేటి పరిస్థితుల్లో విపక్ష నాయకులు.. విదేశీ వేదికలపై మన దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు.

అమెరికాలో ఉన్న రోడ్లు మన దేశంలో సాధ్యమా అని అనుమానాలు వచ్చాయి. 77వేల కోట్లతో చేపట్టిన స్వర్ణ చతుర్భుజి కి ప్లాన్ చేస్తే చాలా మంది విమర్శించారు. కానీ దాన్ని సాధికారికంగా ముందుకెళ్లి సాకారం చేసుకున్నాం. వాజ్ పేయి స్ఫూర్తితో.. నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ మనం ముందుకెళ్తున్నాం.

దేశ భద్రత, దేశ సమగ్రత విషయంలో రాజీ పడలేదు. శత్రుదేశమైన పాకిస్తాన్‌కు బస్సులో వెళ్లారు. స్నేహపూర్వకంగా ఉండాలని ప్రయత్నించారు. అదే సమయంలో వారు వెన్నుపోటు పొడిచేసేందుకు ప్రయత్నిస్తే.. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి సైనికుల సహాయంతో కార్గిల్ యుద్ధంతో పాక్ కు బుద్ధి చెప్పారు. .2025 డిసెంబర్ వరకు ఏడాదిపాటు అటల్ జీ జన్మజయంత్యుత్సవాలు జరుపుకుంటున్నాం. ఏబీవీ ఫౌండేషన్ ద్వారా ఏడాదిపాటు ఉత్సాహంగా కార్యక్రమాలు నిర్వహించి.. స్మారకోపన్యాసాలు ఏర్పాటు చేయాలి.

7

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 25, డిసెంబర్ 2024

## దేవుళ్లను గుర్తు చేసుకోవడం కాదు.. వారి మార్గాన్ని అనుసరించాలి

- **ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్**




నెల్లూరు, మహానాడు: నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిలు పాల్గొన్నారు. ఊరందూరు సురేంద్రబాబు అధ్యక్షతన కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. అధికారంలో ఉన్నా లేకున్నా దశాబ్ద పైకాలంగా నగరంలోని దైవజనుల సమక్షంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు జరుపుతూనే ఉన్నాను. కార్యక్రమంలో పి ఎల్ రావు, మామిడాల మధు, పెంచల నాయుడు, సాబీర్ ఖాన్, గంగాధర్, భరత్ కుమార్, పొత్తూరి శైలజ, కొమరి విజయ, రేవతి, శ్రీదేవి, రసూల్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## బీఆరెస్ పాలనలో 6,121 మంది రైతుల ఆత్మహత్యలు

- **రైతుల గురించి మొసలి కన్నీరు కారుస్తున్న బిఆరెస్ పెద్దలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు**
- **రైతుబంధు పేరిట అర్హత లేని వారికి రూ. 25,672 కోట్లు దోచి పెట్టింది మీరు కాదా?**
- **రాళ్లు, రప్పలకు, రోడ్ల నిర్మాణం కోసం సేకరించిన భూములకు, రియల్ ఎస్టేట్ లే అవుట్లకు రైతు బంధు ఇచ్చిందెవరు?**
- **ప్రజాధనం దుర్వినియోగం కాకూడదని, మీరు చేసిన తప్పులను సరిదిద్దిన తర్వాత రైతు భరోసా ఇస్తామంటే మాపై విమర్శలా?**
- **ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్: పదేళ్ల పాలనలో ఓటు బ్యాంకు రాజకీయాలతో రైతులను మోసగించిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు దొంగ ప్రేమను ఒలకబోస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతుబంధు పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను 'రైతు భరోసా' పథకం కోసం సరిదిద్ది రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తుంటే బాధ్యత కలిగిన ప్రధాన ప్రతి



పక్షంగా అభినందించాల్సింది పోయి అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టడం ఎంత వరకు సమంజసమని మంగళవారం నాడు ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

పదేళ్ల లో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి సేకరించిన భూములకు, సాగులో లేని రాళ్ల గుట్టలకు 'రైతు బంధు' పేరిట దోచి పెట్టిన ఘనత మీకే దక్కిందంటూ ఎద్దేవా చేశారు. 2018-19 నుంచి 2022 2023 వరకు రూ.25,672 కోట్ల నిధులను సాగులో లేని భూములకు చెల్లించారు. ఒక్కసారి వెనక్కి తిరిగి, మీ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో చూసుకోవాలని శ్రీధర్ బాబు హితవు పలికారు.

ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని వివరించారు. వ్యవసాయం గిట్టుబాటు కాక ఆత్మ హత్య చేసుకున్న రైతుల కుటుంబాల ఉసురు తగిలే, మీరు అధికారం కోల్పోయారని గుర్తుంచుకోవాలన్నారు. 2014-2022 వరకు తెలంగాణాలో 6,121 మంది అన్నదాతలు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడిన విషయాన్ని మర్చిపోతే ఎలా ఆయన ప్రశ్నించారు.

నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం ఈ బలవన్మరణాల అంకెలను 2022 లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించింది. ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతు గా నిలిచి మీరు చేసిన పాపాలను కడుక్కో వాలని శ్రీధర్ బాబు సూచించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మీరు అప్పుల కుప్పగా మార్చి దిగిపోయినా రైతులకు ఇచ్చిన మాట మేరకు ఏక కాలంలో రూ. 21 వేల కోట్లు మాఫీ చేశామని గుర్తు చేశారు. మీడియాలో కనిపించడం మానుకుని ప్రజల మధ్యకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారమయ్యేందుకు ప్రయత్నించాలని శ్రీధర్ బాబు హితవు పలికారు.



### తడిసిన, మొలకొచ్చిన ధాన్యాన్ని కొనేలా చర్యలు

- **చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

వినుకొండ, మహానాడు: వర్షాలకు తడిచిన, మొలకొచ్చిన ధాన్యాన్ని కూడా కొనేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈపూరు మండలంలో దెబ్బతిన్న పంటలను మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. పంట నష్టం అంచనాలపై అధికారులు నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. అక్కడి నుంచే జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి తడిసిన, మొలకొచ్చిన ధాన్యాన్ని కొనేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## మొక్కలు నాటి ప్రకృతితో మమేకమవుదాం

- **రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత శాఖ మంత్రి సవిత**

విజయవాడ: చెట్లు పెంచుతూ, సేంద్రీయ వ్యవసాయం సాగు చేస్తూ ప్రకృతితో మమేకమవుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. చెట్ల పెంపకంతోనే ఆరోగ్యంతో కూడిన ఆయువు లభిస్తుందని వెల్లడించారు. నగరంలోని మొగల్రాజ పురంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఏపీ ఫ్లవర్ షో ను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు.

ఫ్లవర్ షో ఏర్పాటు చేసిన 70 స్టాళ్లను మంత్రి తిలకించారు. ప్రతి స్టాల్ దగ్గరకెళ్లి మొక్కలు, వాటి రకాలను అడిగి



తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను కూడా మంత్రి సందర్శించి, కొనుగోలు చేశారు. ఏయే ప్రాంతాల నుంచి వచ్చారు...అమ్మకాలు ఏ మేర జరుగుతున్నాయా? అని స్టాళ్ల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు మొక్కలు, సేంద్రీయ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేశారు.

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. మొక్కలు కంటికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయన్నారు. విజయవాడలో వరుసగా అయిదు పర్యాయాలు




ఫ్లవర్ షోలు ఏర్పాటు చేసిన నిర్వాహకుడు గరిమెళ్ల జానకీ రామ్‌ను అభినందించారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్‌తో ఉష్ణోగ్రతలు భూమి వేడెక్కుతోందని ఆందోళన వ్యక్తంచేశారు.

గత వేసవిలో నమోదైన ఉష్ణోగ్రతలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్లతోనే పచ్చని జీవితాలు సాధ్యమవుతాయన్నారు. పురుగుల మందులు, ఎరువుల స్థానంలో సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. సేంద్రీయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందన్నారు. వివిధ రకాల మొక్కల స్టాళ్లను గుంటూరు, భీమ



వరం, కాకినాడ, బాపట్ల, కడియంతో పాటు తమిళనాడు, తెలం గాణ, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన వారు కూడా ఏర్పాటు చేశారన్నారు. నగర వాసులు ఫ్లవర్ షోను సందర్శించి మొక్కలు, సేంద్రీయ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.అంతకుముందు ఫ్లవర్ షో సందర్శనకు వచ్చిన మంత్రి సవితకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం మర్యాదపూర్వక పర్యటన సందర్భంగా గణపతి సచ్చిదానంద స్వామిజీ రాజ్‌భవన్‌కు చేరుకున్న వారిని గవర్నర్ దత్తాత్రేయ దంపతులు శాలువాతో సత్కరించి, విశ్వరూపంలో ఉన్న శ్రీకృష్ణుడి విగ్రహాన్ని బహూకరించడం జరిగింది. ఈ పర్యటన సందర్భంగా గణపతి సచ్చిదానంద స్వామి దత్తాత్రేయ, వారి సతీమణి బండారు వసంత మరియు ఇతర కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, వారికి ప్రసాదాలు అందజేశారు.**



**ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

## భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలేవా?

- **మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు కారణం అక్కడ అధునాతన ఆయుధాలు**
- **చైనా దురాక్రమణ, మణిపూర్ అంతర్యుద్ధంపై చర్చ జరగాలి**
- **రవీంద్రభారతిలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: చాలామంది సిద్ధాంతాలు చెబుతారు.కానీ పాటించే వారు మాత్రం కొద్దిమందే ఉంటారు. అలాంటి వారిలో యాదవరెడ్డి గారు ఒకరు. నమ్మిన సిద్ధాంతాన్ని పాటించే వ్యక్తి ఆయన. సురవరం లాంటి వారు హార్డ్ కోర్ కమ్యూనిస్టులు అయితే, జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి లాంటి వారు సాఫ్ట్ కోర్ కమ్యూనిస్టులు. దేశంలో పేదలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు వారు కాంగ్రెస్ పార్టీలో పని చేశారు.

పదవుల కోసం కాకుండా సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారు పని చేశారు. తెలంగాణ ఉద్యమంలోనూ యాదవరెడ్డి గారి కృషి ఎన్టీజో ఉంది. తెలంగాణ కోసం తెర వెనుక కృషి చేసిన వారిలో ఆయన ఒకరు. తెలంగాణ కోసం సోనియాగాంధీ చర్చించిన సమ యంలో ఆయన కూడా తెలంగాణ ఆవశ్యకతను సోనియాకు వివరించారు. తెలంగాణ బిల్లును ఆమోదించించడంలో జైపాల్‌రెడ్డితో పాటు యాదవ రెడ్డి తన బాధ్యత నిర్వ హించారు. ముల్కీ- నాన్ ముల్కీ నుంచి, తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు సంపూర్ణ వివరాలతో ఒక పుస్తకాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ తరాలకు తెలంగాణ ఉద్యమ పరి ణామక్రమాలను వివరిస్తూ తెలంగాణ ఉద్యమం చరిత్రను పుస్తక రూపంలో తీసుకురావాలని కోరుతున్నా. ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన వారి గురించి కూడా ఆ పుస్తకంలో వివరించాల్సిన అవసరం ఉంది. అలాంటి పుస్తకాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నా.

2014 తరువాత దాదాపు 2వేల నుంచి 4వేల చదరపు కి.మీ వరకు భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంది. దీనిపై చర్చ చేసేందుకు పాలకులకు ధైర్యం లేదు. చర్చించే వారు అసలే లేరు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు కారణం అక్కడ అధునాతన ఆయుధాలు. ఖనిజ సంపదను దోచుకోవడానికి కార్పొరేట్




సంస్థలు అక్కడ అంతర్యుద్ధాన్ని ప్రోత్సహిస్తున్నాయి.

మన దేశంలో రెండు గిరిజన జాతులు ఎదురుపడితే అధునాతన ఆయుధాలతో ఊచకోత కోసుకునే పరిస్థితి ఏర్ప డింది. భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్ప లేవా?... తలచుకుంటే అక్కడి ఆయుధాలను సీజ్ చేయ లేరా? దేశంలో నెలకొన్న భయానక వాతావరణంపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. దేశంలో జరుగుతున్న అప్రక టిత యుద్ధంపై కూడా చర్చ జరగాలి. చైనా దురాక్రమణ, మణిపూర్ అంతర్యుద్ధంపై చర్చ జరగాలి. వాటిని నియం త్రించాలి. అప్పుడే దేశంలో శాంతి నెలకొల్పబడుతుంది.

## నమ్మకానికి మారుపేరు ముస్లిం సమాజం

- **ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**
- **వెస్ట్ నుంచి టీడీపీలోకి భారీ సంఖ్యలో చేరిన ముస్లింలు**

విజయవాడ, మహానాడు: పశ్చిమ నియోజవర్గంలో తనకి 57 వేల మెజార్టీ రావటానికి అన్ని వర్గాలతో పాటు ముస్లిం వర్గం మద్దతు పలికి ఓటు వేసిందని, నీతి, నిజాయితీ, నమ్మకానికి మారు పేరు ముస్లిం సమాజమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొ న్నారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గం 41వ డివిజన్ కి చెందిన గాలిబ్ షహీద్ దర్గా ప్రెసిడెంట్ మహ్మద్ ముష్టాక్ అహ్మద్ తన మద్దతు దారులు 200 మందితో కలిసి తెలుగుదేశం పార్టీ (టీడీపీ)లో చేరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, రాష్ట్రం కోసం చేపట్టిన అభివృద్ధి పనులు నచ్చి మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో టీడీపీలో చేరారు. ముందుగా ముస్లిం నాయకులు ఎంపీను ముస్లిం మత సంప్రదాయం ప్రకారం సన్మానించారు.

అనంతరం వీరికి ఎంపీ, టిడిపి ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎంపిపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముస్లిం సమాజం అభివృద్ధి, అభ్యున్నతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. ఆటోమొబైల్ రంగంలో పని చేసిన తమ కుటుంబానికి ముస్లిం సోదరులతో మంచి అనుబంధం వుందన్నారు. మనందరం కలిసికట్టుగా వుండి ఏ చిన్న సమస్య వచ్చినా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా పరిష్కరించుకుందామన్నారు.



సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే మైనార్టీలకు రక్షణ వుంటుందన్నారు.

రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ ఎన్టీఆర్ హయం నుంచి ఇప్పటి వరకు మైనార్టీలకు న్యాయం కేవలం తెలగుదేశం పార్టీ వల్లే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆషా, టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఎమ్.ఎస్.బేగ్, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు బొప్పన భవ కుమార్‌లతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 25, డిసెంబర్ 2024

## సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో

# ఏ-11గా అల్లు అర్జున్

- ఏ18గా మైత్రీ మూవీస్
- నిందితుల జాబితా ఇదే!

హైదరాబాద్: ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు పుష్ప-2ను నిర్మించిన మైత్రీ మూవీస్‌ను ఏ-18గా చేర్చారు. ఈ కేసులో అల్లు అర్జున్ ఏ-11గా ఉన్నారు. ఏ-1 నుంచి ఏ-8 వరకు సంధ్య థియేటర్ యాజమాన్యం, మేనేజర్, ఏ-9, ఏ-10గా థియేటర్ సెక్యూరిటీ, ఫ్లోర్ ఇంఛార్జ్‌లను నిందితులుగా చేర్చారు.

ఏ-12 నుంచి ఏ-17 వరకు అల్లు అర్జున్ బౌన్సర్లను, ఫ్యాన్స్ అసోసియేషన్ నేతను చేర్చారు. ఏ-1గా అగమాటి పెదరామిరెడ్డి (థియేటర్ ఓనర్), ఏ-2గా అగమాటి చిన్నరామిరెడ్డి (థియేటర్ ఓనర్), ఏ3గా ఎం.సందీప్ (పార్ట్‌నర్), ఏ-4గా సుమిత్ (పార్ట్‌నర్), ఏ-5గా అగమాటి వినయ్ (పార్ట్‌నర్), ఏ-6గా అశుతోష్ రెడ్డి (పార్ట్‌నర్), ఏ-7గా రేణుకాదేవి (పార్ట్‌నర్), ఏ-8గా అరుణారెడ్డి (పార్ట్‌నర్), ఏ-9గా నాగరాజు (మేనేజర్), ఏ-10గా విజయ్ చందర్ (లోయర్ బాల్కానీ ఇన్‌చార్జ్) ఉన్నారు. ఏ-11గా అల్లు అర్జున్, ఏ-12గా సంతోష్ (అల్లు అర్జున్ పీఏ), ఏ-13గా శరత్ బన్నీ (అల్లు అర్జున్ మేనేజర్), ఏ-14గా రమేశ్ (సెక్యూరిటీ టీమ్), ఏ-15గా రాజు (సెక్యూరిటీ టీమ్), ఏ-16గా వినయ్ కుమార్(ఫ్యాన్స్ అసోసియేషన్), ఏ-17గా ఫర్వేజ్(బాడీగార్డ్), ఏ-18గా మైత్రీ మూవీస్ నిర్మాతలను రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.



# పోలీసుస్టేషన్‌లో పుష్ప

- మూడున్నర గంటలకుపైగా అల్లు అర్జున్ విచారణ
- సంధ్య థియేటర్ అంశంలో వీడియో పుటేజ్ ఆధారంగా ప్రశ్నలు
- కొన్నింటికి సమాధానాలు దాటవేసిన అల్లు అర్జున్
- మళ్లీ పిలుస్తామన్న ఏసీపీ
- తప్పకుండా వస్తానన్న బన్నీ
- బౌన్సర్ అంటోనీని అరెస్ట్ చేసిన పోలీసులు
- అల్లు అర్జున్ బౌన్సర్లకు ఆర్గనైజర్గా పని చేస్తున్న అంటోనీ

హైదరాబాద్: సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. దాదాపు మూడున్నర గంటలకు పైగా విచారణ సాగింది. విచారణ అనంతరం ఆయన జూబ్లీహిల్స్ నివాసానికి చేరుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు సోమవారం నోటీసులివ్వగా, లీగల్ టీంతో చర్చించిన అనంతరం విచారణ కోసం మంగళవారం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు.

అల్లు అరవింద్, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి, నిర్మాత బన్నీ వాసు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. న్యాయవాదులతో కలిసి హాజరైన అల్లు అర్జున్‌ను సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ విచారించారు. ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో విచారణ జరిగింది. అల్లు అర్జున్ విచారణ దృష్ట్యా చిక్కడపల్లి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో జరిగిన రోజు పరిణామాల ఆధారంగా పోలీసులు ప్రశ్నించారు. సీసీ టీవీ కెమెరా దృశ్యాల ఆధారంగా థియేటర్ ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాల వద్ద ఉన్న సాక్ష్యుల నుంచి వివరాలు సేకరించారు. దీని ఆధారంగా అల్లు అర్జున్‌ను ప్రశ్నించారు.

### వీడియో పుటేజ్ ఆధారంగా విచారణ

సంధ్య థియేటర్ ఘటనపై పోలీసులు ఇప్పటికే ఓ వీడియో విడుదల చేశారు. ఈ వీడియో ఆధారంగా అల్లు అర్జున్ను ప్రశ్నంచారు. బెయిల్పై బయటకు వచ్చిన తర్వాత అల్లు అర్జున్ పెట్టిన ప్రెస్ మీట్‌లో ప్రస్తావించిన అంశాలపైనా ఆరా తీశారు. సంధ్య థియేటర్ సీనియర్ మేనేజర్ నాగరాజును ఇప్పటికే రెండురోజుల పాటు కస్టడీలోకి తీసుకుని పోలీసులు వివరాలు రాబట్టారు. పుష్ప-2 ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ సహా ఇతర నటీనటుల రాకకు సంబంధించిన అనుమతిని పోలీసులు తిరస్కరించినట్లు నాగరాజు అంగీకరించారు.

అయితే ఈ విషయాన్ని నాగరాజు చెప్పారా ? లేదా అనే విషయంపైనా అల్లు అర్జున్‌ను నుంచి స్పష్టత తీసుకున్నట్లు తెలుస్తోంది. థియేటర్ యజమాన్యం నుంచి మీకు సమాచారం అందిందా? అందినప్పటికీ మీరు ప్రిమియర్‌షోకు వచ్చారా? అనే విషయంపైనా ప్రశ్నలు అడిగారు. ఘటన జరిగిన పరిణామాలపై అన్ని కోణాల్లో విచారణ నిర్వహించిన పోలీసులు.. అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగిన సమయంలో అల్లు అర్జున్ బౌన్సర్లు వ్యవహరించిన తీరును పోలీసులు తీవ్రంగా పరిగణించారు. వ్యక్తిగత సిబ్బంది అభిమానులు తోసివేయడంతోనే ఘటన జరిగినట్లు అనుమానిస్తున్నారు.

### ఏమైనా తెలిసిందా?

తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ను తమదైన శైలిలో పోలీసులు కీలక ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టినట్లుగా తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు వివిధ అంశాలపై ప్రశ్నించారు. పుష్ప ప్రీమియర్స్ సందర్భంగా డిసెంబర్ 4 రాత్రి ఏం జరిగిందన్న విషయంపైనే పోలీసులు అల్లు అర్జున్ ను సమాధానాలు రాబట్టారు. అల్లు అర్జున్ చెప్పే ప్రతి మాటలను రికార్డు చేశారు. అల్లు అర్జున్ కు ప్రధానంగా మూడు ప్రశ్నలు సంధించారు.. వాటికి అనుబంధంగా ఇతర విషయాలను కూడా తెలుసుకున్నట్లుగా తెలుస్తోంది.

### పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదని తెలియదా?

పోలీసులు సంధ్య థియేటర్‌కు హీరో, హీరోయిన్ రాకూడదని పక్కాగా సమాచారం ఇచ్చినప్పుడు, థియేటర్ నిర్వాహకులు అదే సమాచారాన్ని చిత్రబృందానికి అందించినప్పుడు, పర్మిషన్ లేదనే విషయం తెలిసి కూడా ఎందుకు థియేటర్ కు వచ్చారు అంటూ బన్నీకి పోలీసులు ప్రశ్నలు సంధించారు. పైగా రోడ్ షో ఎందుకు చేశారనే ప్రశ్న ఎదురైంది. దీనికి అల్లు అర్జున్ తనకు అనుమతి లేదన్న విషయం తెలియదని చెప్పినట్లుగా తెలుస్తోంది.

పోలీసులే రూట్‌క్లియర్ చేయడంతో అనుమతి ఉందనుకున్నానని ఆయన చెప్పినట్లుగా లీకు అయింది. రేవతి చనిపోయిందన్న విషయంపై రెండో ప్రశ్నను పోలీసులు అడిగినట్లుగా తెలుస్తోంది. రేవతి తొక్కిసలాటలో మృతి చెందిందన్న విషయం తెలుసా అని అడిగితే అల్లు అర్జున్ తెలుసు.. కానీ తర్వాతి రోజు తనకు తెలిసింది అని చెప్పినట్లు పోలీసు వర్గాలు వెల్లడించారు.

### థియేటర్‌లో పోలీసులు కలవలేదు

రేవతి చనిపోయిందని, ఆమె బాబు చావు బతుకుల్లో ఉన్నాడని, వెంటనే థియేటర్ నుంచి వెళ్లిపోవాలని ఏసీపీ, డీసీపీ మీ వద్దకు చెప్పారా అనే ప్రశ్న అల్లు అర్జున్ ను పోలీసులు విచారణలో అడిగారు. దీనికి సమాధానంగా తన వద్దకు ఏ పోలీసులు రాలేదని, తనకేం చెప్పలేదని, మీడియాకు పోలీసులు తప్పుడు సమాచారం ఇచ్చారని తాను ప్రెస్ మీట్ లో చెప్పిన విషయానికే అర్జున్ కట్టుబడి ఉన్నట్లుగా చెబుతున్నారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన పైన పోలీసులు చెబుతున్న దానికి అల్లు అర్జున్ చెబుతున్న దానికి చాలా వ్యత్యాసం ఉండడంతో మళ్లీ విచారణ చేయాల్సి వచ్చిందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. తొక్కిసలాటకు సంబంధించిన 10 నిమిషాల వీడియోను అల్లు అర్జున్‌కు చూపించి పోలీసుల ఇంటరాగేషన్ చేయగా కాస్త గందరగోళానికి గురైనట్లు తెలుస్తోంది.

కొన్ని ప్రశ్నలకు మాత్రం తడుముకోకుండా సమాధానం చెప్పిన అల్లు అర్జున్.. పలు కీలక ప్రశ్నలకు మాత్రం నోరు మెదపలేదని పోలీసులు తెలిపారు. ఏసీపీ, డీసీపీ మీకు ఆడిటోరియంలో కలిసారా? అనే ప్రశ్నకు.. వాళ్ళు ఎవరూ నన్ను కలవలేదంటూ సమాధానం ఇచ్చినట్లు తేలింది.

కాగా, అర్జున్ తరపు లాయర్ల బృందం కూడా పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. అయితే ఒక్క లాయర్ ను మాత్రం అర్జున్ ను ప్రశ్నిస్తున్న రూంకు దూరంగా ఉండి చూసేందుకు అనుమతి ఇచ్చారు. కేవలం అబ్జర్వేషన్ కు మాత్రమే అనుమతి ఇచ్చారు. పోలీసులు అడిగిన ప్రశ్నలు.. దానికి అర్జున్ ఇచ్చిన సమాధానాలపై ఆయన లీగల్ టీం రివ్యూ చేసి పోలీసులు ఏమైనా కొత్త అభియోగాలు మోపేందుకు అవకాశం ఇచ్చమా అన్న అంశంపై పరిశీలన చేసి తదుపరి వ్యూహం ఖరారు చేసుకునే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు దిగువ కోర్టులో బెయిల్ కోసం అల్లు అర్జున్ పిటిషన్ వేసుకోవాల్సి ఉంది.

### ఎప్పుడు పిలిచినా వస్తా

ఏసీపీ రమేష్ కుమార్, ఇన్స్పెక్టర్ రాజు నాయక్ సమక్షంలో జరిగిన విచారణ సందర్భంగా అల్లు అర్జున్ నుంచి రాత పూర్వకంగా హామీ తీసుకున్నారు. అవసరమైతే మరోసారి విచారణకు రావాలని పోలీసులు అల్లు అర్జున్ ను ఆదేశించగా, తప్పకుండా వస్తానని, పోలీసు విచారణకు సహకరిస్తానని అల్లు అర్జున్ హామీ ఇచ్చారు. అయితే, విచారణకు ముందు లీగల్ టీమ్ తో సంప్రదింపులు చేశారు. సోమవారం నోటీసులు అందగానే.. పోలీసుల నోటీసులపైన అల్లు అర్జున్ తన లీగల్ టీంతో చర్చలు జరిపారు.

కాగా, చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ వద్ద భారీ బందోబస్తు దాదాపు మూడున్నర గంటల విచారణ తర్వాత అల్లు అర్జున్ తిరిగి జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి వెళ్లారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో విచారిస్తున్న క్రమంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ నుంచి 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు విధించారు. వాహనాల రాకపోకలను సైతం నిలిపివేశారు.

## బౌన్సర్ అంటోనీ అరెస్ట్

అర్జున్ ను ఓ వైపు ప్రశ్నిస్తున్న సమయంలో ఆయన బౌన్సర్ల టీం లీడర్ అయిన ఆంటోనిని పోలీసులు అరెస్టు చేశారు. సంధ్య థియేటర్ లో సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. నిబంధనల మేరకు బౌన్సర్లను నియమించుకున్నారా? లేదా అనే అంశంపైనా అల్లు అర్జున్ నుంచి వివరాలు రాబట్టారు. ఈ కేసులో మరికొంత మందికి కూడా నోటీసులు ఇచ్చి విచారణ నిర్వహించాలని భావిస్తున్నారు.

విచారణ జరుగుతుండగానే.. ఈ ఘటనలో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. తొక్కిసలాటకు ప్రధాన కారకుడిగా బౌన్సర్ ఆంటోని అని గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. బౌన్సర్లకు ఆంటోని ఆర్గనైజర్‌గా వ్యవహరిస్తుండగా ఆ రోజు వారి అత్యుత్సాహం వల్లే ఘటన జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. నగరంలో ఎక్కడా ఈవెంట్ జరిగినా ఆంటోని బౌన్సర్లను ఆర్గనైజ్ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో డిసెంబర్ 4న సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా హీరో అల్లు అర్జున్ వచ్చే సమయంలోనూ ఆంటోనీనే బౌన్సర్లను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా థియోటర్ దగ్గర సీన్ రీ కన్స్ట్రక్షన్



చేసి.. సంధ్య థియేటర్‌కు తీసుకువచ్చి ఆ రోజు ఏం జరిగింది? అన్న వివరాలను రాబట్టారని తెలుస్తోంది. -ఆంటోనీతో సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేయించిన పోలీసులు.. తొక్కిసలాటకు ఇతనే ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు. పోలీసులతో కూడా అంటోనీ దురుసుగా ప్రవర్తించినట్లు తేలింది. దాదాపు 50 మందికి పైగా బౌన్సర్లతో అల్లు అర్జున్ సంధ్య థియేటర్లోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ బౌన్సర్లు చాలా సేపటి వరకు అల్లు అర్జున్ వద్దకు పోలీసులు వెళ్లకుండా అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఏకంగా పోలీసులనే కొందరు బౌన్సర్లు నెట్టేశారు.

## యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్: వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గానుచేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సీ అనిల్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్‌సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్‌తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణ పనులు మరింత వేగం పెరగాలని, నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని



అన్నారు.

ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

## నెలలు గడిచేకొద్ది బాబులో భయం పెరిగిపోతుంది

- ఏ టీడీపీ కార్యకర్త ఎవరి ఇంటికి వెళ్ళే పరిస్థితి లేదు.
- ప్రజలకిచ్చిన ప్రతీ హామీని అమలుచేసిన ప్రభుత్వం మనది
- చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అని చేతులెత్తేసింది
- ప్రజా సమస్యలపై ప్రజల తరుపున మనం పోరుబాట పట్టాం
- మీ అందరి సహాయ, సహకారాలు కావాలి - కడప కార్పొరేటర్లు, ముఖ్యనేతల సమావేశంలో వైయస్ జగన్

కడప: ఇడుపులపాయలో కడప కార్పొరేటర్లు, ముఖ్యనేతలతో వైయస్ జగన్ సమావేశమయ్యారు, ఈ సమావేశంలో వారినుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే...ప్రజలకిచ్చిన మాటమీద నిలబడి, ప్రజల కష్టాలను నా కష్టాలుగా భావించి, ప్రజలకు మంచి చేశాం, ఈ రోజు కూడా ప్రతి ఇంటికీ మనం కాలర్ ఎగరవేసు కుని వెళ్ళగలుగుతాం, ప్రతి ఇంట్లో మనం చెప్పింది చేశామనే మాట ప్రజల నుంచి వినిపిస్తుంది, ప్రజలు సంతోషంగా మీరు చేశారంటున్నారు.

అదే టీడీపీ నాయకులు ఎవరైనా ప్రజల దగ్గరకు వెళ్ళి ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్ చేశామని వెళ్ళగలుగుతారా, వాళ్ళు ప్రజల దగ్గరకు వెళ్ళాలంటే భయపడే పరిస్థితి, ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలతో సహా నీకు రూ.15 వేలు, నీకు రూ.15 వేలు అని వారి తల్లులైతే నీకు రూ.18 వేలు, ఆ అమ్మలకు తల్లులు, అత్తలు కనిపిస్తే నీకు రూ.48 వేలు అని, 20 ఏళ్లు దాటిన పిల్లవాడు ఇంట్లో కనిపిస్తే రూ.36 వేలు అని, కండువా వేసుకుని ఇంట్లోంచి రైతు బయటకు వస్తే నీకు రూ.20 వేలు అని ఇంట్లో ఎవరినీ వదిలిపెట్టకుండా ఆశపెట్టారు. వారంతా మా డబ్బులు ఏమయ్యాయని నిలదీస్తారు, ఏ టీడీపీ కార్యకర్త ఎవరి ఇంటికి వెళ్ళే పరిస్థితి లేదు.

జమిలి ఎన్నికలు 2027లో అంటున్నారు, నెలలు గడిచేకొద్ది చంద్రబాబులో భయం పెరిగిపోతుంది, మనం రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళుతున్నాం, మన ప్రభుత్వం మళ్ళీ రాగానే నాతో పాటు ఈ



కష్టాల్లో ఉన్నవారికి మంచిరోజులు వస్తాయి, ఇబ్బందులు కొంతకాలం ఉంటాయి, మనల్ని ప్రలోభాలకు గురిచేసినా కొంత ఓపిక పట్టండి, మీకు నా తమ్ముడు అవినాష్ అందుబాటులో ఉంటారు, మీకు ఏ అవసరం వచ్చినా తనను కలవండి, తప్పకుండా సాయం చేస్తారు, నేను కడప బిడ్డను కాబట్టే మీరంటే నాకు ప్రత్యేకమైన అనుబంధం, మీరందరి ప్రేమ ఎప్పటికీ మరిచిపోను.

మనం ఇంతత్వరగా ప్రజల్లోకి వెళ్ళాల్సి వస్తుందనుకోలేదు, చంద్రబాబు బాదుడే బాదుడులాగా పాలన సాగిస్తున్నారు, సూపర్ సిక్స్ లేదు సూపర్ సెవెన్ లేదు, అందుకే మనం పోరుబాట పట్టాల్సి వస్తుంది, ఇప్పటికే రైతు ధర్నా చేశాం, ఈ నెల 27న కరెంట్ బిల్లులపై మరో నిరసన కార్యక్రమం, జనవరి 3న విద్యార్థుల ఫీజురీఇంబర్స్‌మెంట్‌పై వారి తరుపున మరో కార్యక్రమం చేయాల్సి వస్తుంది. మీ అందరి సహాయ సహకారాలు కావాలి, మీరంతా నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాను.

# శ్రీశైల మల్లన్న స్పర్శదర్శనం, ఆర్జిత అభిషేకాలు నిలుపుదల

- భక్తులందరికీ త్వరితగతిన దర్శనం కోసమే ఈ నిర్ణయం
- ఈవో శ్రీనివాసరావు వెల్లడి



శ్రీశైలం, మహానాడు: జనవరి ఒకటోతేదీన ఐచ్ఛిక సెలవు రోజు కావడంతో శ్రీశైల దేవస్థానానికి భక్తుల రద్దీ ఉంటుందని దేవస్థానం అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు శ్రీశైల మల్లన్న స్పర్శ దర్శనం, ఆర్జిత గర్భాలయ అభిషేకాలు, సామూహిక అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేసి, భక్తులందరికీ కూడా శ్రీస్వామి వారి అలంకార దర్శనం మాత్రమే కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఈవో ఎం. శ్రీనివాసరావు తెలిపారు. భక్తులందరూ కూడా ఈ మార్పును గమనించి సహకరించవలసినదిగా కోరారు. అలాగే ఉదయాస్తమాన సేవ, ప్రాతఃకాల సేవ, ప్రదోషకాల సేవలు కూడా ఆ రోజున నిలుపుదల చేశామని, క్యూ కాంప్లెక్సులో వేచివున్న భక్తులకు ఎప్పటికప్పుడు మంచినీరు, అల్పాహారం అందజేస్తామని తెలిపారు. ప్రతి భక్తునికి శ్రీ స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఈవో తెలిపారు.



## క్రీస్తును ఆరాధించటమే క్రిస్మస్


- హెూంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి, మహానాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'క్రిస్మస్' అంటే ప్రతి క్షణం క్రీస్తును ఆరాధించడమేనని హెూంమంత్రి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి పట్ల సమభావం, పరుల కోసం ప్రాణత్యాగం చేసేంతటి యేసుక్రీస్తు సుగుణాలు నేటి మానవ సమజానికి ఆదర్శమన్నారు. ప్రతి ఒక్కరి హృదయంలో క్రీస్తు జన్మిస్తే ఇహలోకమే పరలోకమవుతుందని హెూం మంత్రి అనిత తెలిపారు.

## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

- మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి, మహానాడు: క్రిస్మస్ పండుగ ప్రతీ ఒక్కరి ఇంటిలోనూ సంతోషాలు నింపాలని క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి




కొలుసు పార్థసారథి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగానికి ప్రతీకైన యేసుక్రీస్తు బోధనలు ప్రతీ ఒక్కరికీ అనుసరణీయమన్నారు. ప్రేమ, శాంతి, దయాగుణాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి 'యేసుక్రీస్తు' అని ప్రతీ ఒక్కరూ ప్రేమ, దయాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రేమ, దయాగుణాన్ని ఇతరులకు పంచాలని క్రీస్తు ప్రజలకు బోధించడమే కాక, జీవించి చూపించారన్నారు. క్రైస్తవ సోదర, సోదరీమణులందరూ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## అభివృద్ధి పనులకు సహకరించండి

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

మాకవరపాలెం, మహానాడు: కేంద్రం అందిస్తున్న సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఆస్కారం కలిగిందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. మాకవరపాలెం మండలంలో సుమారు 1కోటి 80లక్షలు రూపాయలు నాబార్డ్ నిధులతో గిడుతూరు నుంచి సుంకపూరు వెళ్లే రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులతో దివాళా తీసిందన్నారు. నెలవారీ



వడ్డీలు కట్టడానికే ఆదాయం సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చేపడుతున్న కొన్ని రోడ్ల పనులు గతంలోనే మంజూరయ్యాయని కొంతమంది కబుర్లు చెబుతున్నారన్నారు. అప్పుడే మంజూరైతే ఎందుకు పనులను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలన్నారు. గతంలో తన హయాంలో మంజూరు చేసిన రోడ్డు పనులను స్థానికంగా ఉన్న కొందరు అడ్డుకున్నారన్నారు. గ్రామాల్లో శ్మశానా లను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఒక్కో గ్రామానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో వీవీ రమణ, జనసేన నియోజ వర్గ ఇన్‌ఛార్జి సూర్యచంద్ర, మాజీ సర్పంచ్ చిన్నబాబు, మండల నాయకులు ఆర్ వై పాత్రుడు, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఓబుళాపురం మైనింగ్ కేసు!

- విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో విచారణకు హాజరైన ఉమ్మడి ఏపీ నేతలు

విజయవాడ, మహానాడు: ఓబుళాపురం మైనింగ్ కేసుకు సంబంధించి ఉమ్మడి ఏపీ నేతలు మంగళవారం ఇక్కడకు విచ్చేశారు. 17ఏళ్ల కిందటి కేసు విషయమై వారంతా ప్రజా ప్రతినిధులు కోర్టు విచారణకు హాజరయ్యారు. 2007లో ఓబులాపురం మైనింగ్ పరిశీలనకు వెళ్లిన 21 నేతల మందిపై కేసు నమోదైంది. ఈ కేసు విచారణలో ఉండగానే ముగ్గురు మరణించగా మిగిలిన వారిని తప్పనిసరిగా కోర్టుకు హాజరవాలంటూ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశించడంతో నేతలు కోర్టుకు హాజరయ్యారు.

కోర్టుకు హాజరైన వారిలో మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, దేవినేని ఉమా, నిమ్మకాయల చినరాజప్ప, ఎర్రబెల్లి దయాకర్, అమ ర్నాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు బాబు రాజేంద్ర ప్రసాద్, కోళ్ల లలిత కుమారి, పొలం నాగరాజు, చిన్నబాబు రమేష్, గురుమూర్తి తదితరులు ఉన్నారు.

ఇదిలావుండగా, విజయవాడ కోర్టు ఆవరణలో ఆంధ్ర తెలంగాణ నేతల కలయికతో సందడిగా మారింది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉన్న నేతల్లో కొందరు పార్టీలు మారినా పాత మిత్రులతో ఆత్మీయ సంభాషణలు జరిపారు.

ఓబుళాపురం మైనింగ్ కంపెనీ అక్రమంగా తవ్వకాలు సాగిస్తోందంటూ 2004–2009 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఓఎంసీలో అక్రమాలంటూ ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ పెద్ద ఎత్తున పోరాట చేసింది. వాటికి వ్యతిరేకంగా నాటి కాంగ్రెస్ పార్టీ ఓబుళాపురం మైనింగ్ కంపెనీ అధినేత గాలి జనార్దన్ రెడ్డి కూడా టీడీపీని తీవ్ర స్థాయిలో విమర్శించే వారు. అప్పట్లో ఓబుళాపురం గనుల తవ్వకాలపై అసెంబ్లీ సభా సంఘాన్ని కూడా నియమించింది. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు నిజనిరారణ కోసం వెళారు. వీరి తరపున వాదోపవాదాలు జరిపిన న్యాయవాదుల్లోగూడపాటి లక్ష్మీనారాయణ, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, ఎంవీవీ సత్యనారాయణ ఉన్నారు.

# సాగునీటి కొరత లేకుండా చర్యలు

- రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ

రామచంద్రపురం, మహానాడు: కాజులూరు మండల పరిధిలోని దుగ్గుదూరు, ఉప్పుమిల్లి గ్రామాల రైతులకు సాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులతో కలిసి మంగళవారం పంట కాలువలు, డ్రైన్ లను పరిశీలించారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు ఎలాంటి నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

దుగ్గుదూరు ఛానల్, కుయ్యేరు ఈస్ట్ సైడ్ ఉన్న మూడువేల ఎకరాల్లో సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీటి కొరత వస్తున్న నేపథ్యంలో సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి సుభాష్ సూచించారు. అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. అన్నదాతలను ఆదుకునేందుకు, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో



నిధులు కేటాయించామన్నారు.

ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రబీ సీజన్లో మినహా ఖరీఫ్ సీజన్లో సాగునీటికి ఎలాంటి కొరత లేదని మంత్రి కి ఇరిగేషన్ అధికారులు వివరించారు. ఇరిగేషన్ ఈఈ వి వి రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు. రమేష్‌బాబు, ఏఈ విన్నకోటి సుజాత, కూటమి నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.



# వైసీపీ పాలనలో నిధులు దొంగిలించి, సొంతానికి ఖర్చు!

- వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆరోపణ

అనంతపురం, మహానాడు: పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచ్ల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిలుగా జాతీయ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం అయిందని మండిపడ్డారు. సర్పంచ్‌ల నిధులను దొంగలించి, దారి మళ్లించి సొంత పథకాలకు వాడు కున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీలకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నా రని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కొరకు తాజాగా గత ప్రభుత్వంలో దొంగిలించిన నిధులు 1000 కోట్ల రూపాయలతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధులు రెండువేల కోట్ల రూపాయలు, ఉపాధి హామీ పథకం ద్వారా 4500 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం శుభ పరిణామం అన్నారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్ల సంఘం రాష్ట్ర కమిటీ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్‌ని ఘనంగా సన్మానించారు .

సన్మానం అనంతరం దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఛాంబర్‌లో పనిచేయడం వల్లనే నేను ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని అందుకు తనకు అవకాశం కల్పించిన రాజేంద్రప్రసాద్ కి, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీపతి వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వినోద్ రాజు, కొత్తపు ముని రెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

## పదవి బాధ్యత స్వీకారోత్సవం

తాడేపల్లి, మహానాడు: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా నియమితులై బాధ్యతలు చేపట్టిన మర్రెడ్డి శ్రీనివాసరెడ్డికి ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వ్యవసాయం, రైతు సమస్యల పట్ల ఆయనకు ఉన్న అపార అనుభవం, ప్రభుత్వం ప్రోత్సాహం కలిసి అన్నదాతలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తాడేపల్లి సీఎస్ఆర్ కల్యాణ మండపంలో మంగళవారం మర్రెడ్డి పదవీ బాధ్యత స్వీకారోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ, మంత్రులు నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, తదితరులు హాజరయ్యారు.

### అన్నదాతను ఆదుకోవడమే కూటమి ధ్యేయం: గొట్టిపాటి లక్ష్మి

వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్‌గా దర్శి ప్రాంత వాసి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి నియామకం కావడం ఎంతో ఆనందంగా ఉందని, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ అక్రమాలకు, అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడ్డ సైనికుడు శ్రీనివాస్ రెడ్డి అని టీడీపీ దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మర్రెడ్డి పదవీ బాధ్యత స్వీకారోత్సవంలో లక్ష్మి పాల్గొని, మాట్లాడారు. శ్రీనివాసరెడ్డి వామ పక్షాల నుండి రాజకీయాల్లోకి వచ్చి పేదలు, రైతులతో పాటు అన్నివర్గాల ప్రజల బాధలు తెలిసిన నాయకుడన్నారు.



దర్శి మండలం, శామంతపూడిలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులను తెలుగుదేశం పార్టీ దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బహూకరించారు.

## విజయవాడ అభివృద్ధి డీపీఆర్ రెడీ

- ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ, మహానాడు: వరదలకు విజయవాడ నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటుగా అమృత్ పథకంలో భాగంగా విజయవాడ నగరానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తాం... తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ లోని టిక్కిల్ రోడ్డు, గీతాంజలి అపార్ట్మెంట్ వీధిలో సుమారు తొమ్మిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంగళవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ 2014–19 సంవత్సరంలో టీడీపీ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేశారని, ఆ అభివృద్ధిని మరిపించే విధంగా ఇప్పుడు మళ్లీ మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. విజయవాడ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టడమేకాదు నగరంలో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, డివిజన్ సెక్రటరీ ఎమ్.రామకృష్ణ, డివిజన్ నాయకులు వీరా రెడ్డి, కృపారావు, కర్రి సురేష్, వి.అరుణ,గిరిబాబు, నాగేశ్వరరావు, స్థానికులు పొన్నం అనిల్ బాబు, పొన్నం శేషగిరిరావు, సుభాషిణి, కోగంటి రామారావు, కోమటి శ్రీధర్ బాబు, ఎండ్లూరి పుల్లయ్య, బద్దూరి వీరారెడ్డి, మల్లెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

10

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 25, డిసెంబర్ 2024

# తరిగిపోతున్నారు... తస్మాత్ జాగ్రత్త!

(మొదటిపేజీ తరువాయి..)

పేదలకు ఉచిత విద్యుత్ పథకాలు అమలుచేస్తున్నప్పటికీ.. వాటిని అమలుచేసిన రేవంత్‌కు, రావసినంత మైలేజీ రాకపోవడానికి సీనియర్ల సహకారం లేకపోవడమేనన్నది నిర్వివాదం. ఇది సోనియమ్మ ప్రభుత్వమనే చెబుతున్నారే తప్ప, రేవంత్ ప్రభుత్వమని చెబుతున్న వారు లేరు. ఇటీవల రుణమాఫీ ప్రకటించిన తర్వాత.. జిల్లాల్లో రేవంత్‌చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తారని చాలామంది ఊహించారు. జిల్లాల్లో పార్టీ నేతలు దాన్నో పండుగలా చేస్తారని ఆశించారు. కానీ రేవంత్‌తో వ్యక్తిగత సంబంధాలున్న నేతలు మాత్రమే, కాస్త హడావిడి చేయడాన్ని విస్మరించకూడదు. సీనియర్ల నియోజకవర్గాల్లో ఆ ఛాయలేవీ కనిపించకపోవడాన్ని విస్మరించకూడదు.

ఇక సీఎంపై వ్యక్తిగతంగా విపక్షాల మాటలదాడిని ఎదుర్కొనే మంత్రులూ లేరు. ఎంతసేపటికి రేవంత్‌తో పార్టీలో చే రిన మంత్రి సీతక్క, కొంతమంది ఎమ్మెల్యేలు, అరడజను కార్పొరేషన్ చైర్మన్లు తప్ప, సీనియర్లెవరూ దన్నుకు రాని పరిస్థితి. గత కొద్దికాలం నుంచి రేవంత్‌రెడ్డి సోద రుల లక్ష్యంగా విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. లగచర్లలో భూ సేకరణ, సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లెలో సోదరుల దాష్టీకానికి కాంగ్రెస్ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్న వైనం వివాదం సృష్టించింది.

ఆ ఘటనలో కూడా రేవంత్ వల్ల వ్యక్తిగతంగా లబ్ధిపొందిన వారు, బీఆర్‌ఎస్‌పై ఎదురుదాడి చేశారే తప్ప, మంత్రివర్గంలో ఉన్న పెద్ద తలలెవరూ రేవంత్‌కు దన్నుగా నిలబడి ఎదురుదాడి చేయలేదు. బహుశా ఈ కారణంతోనే.. రోశయ్య లాంటి సహచరుడు లేకపోవడం లోటని, రేవంత్ నిర్వేదంగా వ్యాఖ్యానించినట్లు అర్థమవుతుంది.

నిజానికి ఇప్పుడున్న సీనియర్ల స్థాయి కూడా అది కాదు. అరడజను మంది మంత్రులు సీఎం స్థాయి నాయకులే. ఢిల్లీతో నిరంతర సంబంధాలున్న 'పుట్టు కాంగ్రెస్' వాదులే. కాబట్టి, రేవంత్ సీఎంగా ఉన్నంత మాత్రాన, ఆయన సోదరులపై విపక్షాల ఆరోపణలను మీదేసుకుని ఖండించలేరు. కాకపోతే కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్ వంటి ఒకరిద్దరు మంత్రులు మాత్రమే, ఇటీవల అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా, రేవంత్‌ను సమర్ధిస్తూ మాట్లాడటం కొద్దిగా ఊరట.

సరే ముందుగా అనుకున్నట్లు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందే రేవంత్ రెక్కల కష్టంమీదన్నది, మనం మనుషులం అన్నంత నిజం. రేవంత్ లేకపోతే.. తుపాకికి సైతం దొరకని, నిర్జీవంగా ఉన్న కాంగ్రెస్‌కు ఊపిరిపోసి, ఐసియులో ఉన్న పార్టీకి ఆక్సిజన్ ఇచ్చి మారథాన్ క్రీడాకారుడి మాదిరిగా జన క్షేత్రంలో పరుగులు పెట్టేది కాదు. ఈ ఘనత నిస్సందేహంగా రేవంత్‌దే.

ఏడాది పాలనలో అన్నింటా బాహుబలి మాదిరిగా రేవంతే కనిపిస్తారు. ఇప్పటికీ కాంగ్రెస్‌కు రేవంతే దిక్కు. బహుశా ఆ కారణంతోనే ఆయనపై యుద్ధం చేస్తున్న బీఆర్‌ఎస్.. 'రేవంత్‌లో మార్పు తీసుకురండి . లేకపోతే రేవంత్‌ను మార్చండ'ని రాహుల్‌గాంధీని కోరుతున్నారు. అంటే పార్టీకి బాహుబలిగా ఉన్న ఒక్క రేవంత్‌ను తప్పిస్తే చాలు.. కాంగ్రెస్ సర్కారు కుప్పకూలడం, తాము అధికారంలోకి రావడం ఖాయమన్నది గులాబీదళాల అసలు ఆశ. అందుకే విపక్షమైన బీఆర్‌ఎస్ నాయకులు..అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాకుండా, ఆ పార్టీ నియమించిన సీఎం రేవంత్‌ను లక్ష్యంగా చేసుకుని అస్త్రాలు సంధిస్తున్నారు.

ఇక ఎన్నికల ముందు ఇచ్చిన ప్రధాన హామీలలో, ఇంకా ప్రధానమైనవి అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ప్రజలు ఐదేళ్లకు అధికారం ఇచ్చినందున, ఆ కాలవ్యవధిలో వాటిని పూర్తి చేయాల్సి ఉంది. అలాగని "ఐదేళ్లలో ఎప్పుడైనా వాటిని పూర్తి చేస్తాం. అడగటానికి మీరెవర"ని ఎదురుదాడి చేసే అవకాశం లేదు. అయితే ప్రస్తుత ఒట్టిపోయిన ఖజానా చూస్తే.. ఇచ్చినహామీలన్నీ సంపూర్ణంగా అమలుచేయడం ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. అటు ఢిల్లీ నుంచి సహకారం శూన్యం.

రేవంత్ ఢిల్లీకి వెళ్లివస్తున్నా, ఒక్క పనీ సాధించలేకపోతున్నారన్న విమర్శలు ఇప్పటికే లేకపోలేదు. 'రేవంత్ ఢిల్లీ ఖర్చులకు సరిపడా కూడా నిధులు రావడం లేద'ని విపక్షాలు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్న పరిస్థితి. ఈవిధంగా మరో నాలుగేళ్లు సర్కారు బండిని నడపడం రేవంత్‌కు కత్తిమీద సామే.

ఈ సందేహాలకు స్వయంగా రేవంత్ తెరదించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో చేసిన అప్పుల వల్లే మా ఆరుగ్యారెంటీలు అమలుచేయలేకపోతున్నామని రేవంత్ అసెంబ్లీ సాక్షిగా మనసులోమాట బయటపెట్టారు. కాబట్టి.. మిగిలిన పథకాల అమలు చేయడం కష్టమేనని సీఎం హోదాలో చెప్పకనే చెప్పినట్లన్నమాట. అంటే ఇక మిగిలిన నాలుగేళ్లు రాజకీయ వ్యవహారాలు, ఎత్తుగడలతోనే లాగించేస్తారేమో చూడాలి.

ఇక విపక్షనేతగా ఉన్నప్పుడు రేవంత్ చేసిన లెక్కలేనన్ని డిమాండ్లు.. సీఎం అనే వ్యక్తి అమలుచేయడం ఎంత కష్టమోనన్నది ఇప్పుడు అనుభవంలోకి గానీ తెలిసిరాలేదు. అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాలను ఒక్కసారిగా రద్దు చేసుకోవడం అంత సులభం కాదని, దానికి పాలనాపరమైన సమస్యలున్నాయని చెప్పకనే చెప్పారు. అంటే అనుభవమైతే గానీ తత్వం బోధపడలేదన్నమాట. విపక్షనేత-సీఎం పాత్రల్లో తేడా అదే మరి!

విపక్షాలు అధికారంలోకి వచ్చిన పార్టీని, మీ హామీలు ఏమయ్యాయని నెలరోజులు నుంచే వెంటపడుతుండటం సహజం. ఆ పని గతంలో కాంగ్రెస్ కూడా చేసిందే. ఇప్పుడు బీజేపీ,బీఆర్‌ఎస్ ఆ పని చేస్తున్నాయి. అంతే తేడా! ప్రధానంగా రైతులకు ఇచ్చిన హామీల అమలు కాంగ్రెస్‌కు ప్రమాదకరమే. కాకపోతే బీజేపీలోని రెండువర్గాల్లో ఒక వర్గం బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ఉంటే, మరో వర్గం రేవంత్‌కు అనుకూలంగా ఉండటం కొంత ఊరట.

ఎందుకంటే జనం ఆశలు అనంతం. కేసీఆర్ విజటబుల్‌బిర్యానీ పెట్టారు. నేను చికెన్ బిర్యానీ పెడతానని రేవంత్ ఆశచూపితేనే, జనం కాంగ్రెస్‌కు జైకొట్టారు. ఇప్పుడు కనీసం ఆ విజటబుల్ బిర్యానీ కూడా పెట్టడం లేదని, జనం పెదవి విరుస్తున్న వైనం. రైతుబంధును క్రమం తప్పకుండా తీసుకున్న వారికి.. ఇప్పుడు సెల్‌ఫోన్లలో ఠంగుఠంగుమని వచ్చే 'డబ్బు సౌండ్లు' రావడం లేదు. రైతుల్లో నెలకొన్న ఈ అసంతృప్తి రాను రాను పెరిగేదేగానీ తరిగేది కాదు.

హాస్టళ్లలో గత కొద్దినెలల నుంచి శరపరంపరగా జరుగుతున్న విషాద ఘటనలు, రేవంత్ సర్కారుకు మాయనిమచ్చ అన్నది నిర్వివాదం. హాస్టల్ పిల్లలు ఎలుకలు కొరకడంతో ఆసుపత్రి పాలైన ఘటన దారుణం. గత కొద్ది నెలల నుంచి ఫుడ్ పాయిజన్‌తో చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్న విషాదాలు, రేవంత్‌పై ఉన్న నమ్మకాన్ని దారుణంగా దెబ్బతీస్తున్నాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను మీడియాలో చూసే ప్రజలకు, రేవంత్ పాలనపై ఆగ్రహం కలగడం సహజమే కదా? రేవంత్ స్థానంలో ఎవరున్నా అంతే.

అల్లు అర్జున్ ఎపిసోడ్‌లో నగర నడిబొడ్డులో, ఆయన ఇంటిపైకి దాడి చేసిన వైనం.. రాష్ట్ర రాజధానిలోనే లా ఆర్డరులోలేదని చెప్పకనే చెబుతుంది. ఆ కేసుతో సంబంధం లేని పోలీసు అధికారి నిర్భయంగా ప్రెస్‌మీట్ పెట్టి హెచ్చరికలు జారీ చేసిన వైనం, రేవంత్‌కు పాలనపై పట్టుతప్పుతుందన్న సంకేతాలిచ్చేవే. కాకపోతే అర్జున్ ఎపిసోడ్‌లో ఇకపై సినిమాలకు రేట్ల పెంపు, అదనపు షోలు ఉండవని ప్రకటించటం మెచ్చదగిందే. అసలు ఈ ఎపిసోడ్ తర్వాత సినిమా వాళ్ల పొగరు అణచివేసిన మగాడు అన్న ప్రశంసలు కూడా వినిపించకపోలేదు. అది వేరే విషయం.

అసలు హాస్టళ్ల భవనాలకు అద్దె చెల్లించే దిక్కు లేని సర్కారు, భవన యజమానులను బెదిరించడమే వింత. అలా బెదిరించే నైతిక హక్కు-అర్హత పాలకులకు ఉందా అన్నదే ప్రశ్న. వినియోగదారులు బిల్లులు చెల్లించకపోతే, విద్యుత్ శాఖ కరెంట్ కట్ చేస్తుంది. మున్సిపల్ కాంప్లెక్సుల్లో కిరాయిదారులు అద్దె చెల్లించకపోతే నోటీసులిచ్చి ఖాళీ చేయిస్తారు. మరి తమ భవనాలకు ఏళ్ల నుంచి అద్దెలు కట్టనందున, హాస్టళ్లకు తాళాలు వేస్తే తప్పేమిటన్నది ఒక వాదన. వారికి అద్దెలు చెల్లిస్తే ఈ అవమానం ఉండేది కాదు కదా? అలాకాకుండా, దానిని ప్రతిష్ఠగా భావించడమే అవివేకం.

అద్దెలు కట్టని హాస్టల్ భవనాలకు యజమానులు తాళాలు వేస్తే, పిల్లలు రోడ్డునపడుతున్న దారుణ దృశ్యాలు మీడియాలో దర్శిస్తున్నవే. ఈ అంశాన్ని తెరపైకి వచ్చి, సర్కారు మెడలు వంచడంలో బీఆర్‌ఎస్ సక్సెస్ అయింది. అద్దెలు కట్టకుండా, మెస్ బిల్లులు చెల్లించకుండా హాస్టళ్ల పిల్లలను ఆరోగ్యవంతులను ఎలా చేస్తారు? ఆసుపత్రులపాలు కాకుండా ఎలా ఆపుతారు?

అదొక్కటే కాదు. లక్షల రూపాయల్లో ఉన్న బిల్లులు కూడా మంజూరుకానంత భయానకస్థితి ఖజానాను వెక్కిరిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో, కొత్తగా పనులు చేసేందుకు ఏ కాంట్రాక్టరూ సాహసించడం లేదు. ఇప్పటికే వారికి వందలకోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటమే దానికి కారణం. రాజధాని నగరంలో ఏరియా ఆసుపత్రుల్లో దూదికి కూడా దిక్కులేని దుస్థితి. కొన్ని ప్రభుత్వ విభాగాల్లో అయితే.. గత నాలుగు నెలల నుంచి జీతాలు రాని దుస్థితి ఉందంటే, ప్రభుత్వ ఖజానా ఎంత వట్టిపోయిందో అర్థం చేసుకునేందుకు మేధావులే కానక్కర్లేదు. చటాకంత తెలివుంటే చాలు.

అయితే పాలకులకు కావలసిన బడా కాంట్రాక్టర్లకు వందలకోట్లు ఎలా చెల్లిస్తున్నారంటే, దానికి కారణం 'మామూలే'. బిల్లుల చెల్లింపుల్లో కమిషన్ల రాజ్యం ఏలుతోందని, 8 నుంచి 15 శాతం కమిషన్లు తీసుకుని బిల్లులు ఇస్తున్నారన్న విమర్శలు బహిరంగ రహస్యమే. అధికార వియోగంలో ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీ 'మంచి చెడ్డ'లన్నీ, కర్నాటక-తెలంగాణ రాష్ట్రాలే చూసుకోవాలి మరి! అయినా ఆ బాదరబందీలన్నీ, రేవంత్ ఇద్దరు మంత్రులకే వదిలేశారని వినిపిస్తున్న వార్త.

బీఆర్‌ఎస్ రోడ్డెక్కిన తర్వాతనే, సీఎం, మంత్రులు హాస్టళ్లకు వెళ్లి పిల్లలతో కలసి భోజనం చేయడమే దానికి నిదర్శనం. ఆ తెలివేదో ముందే ఉంటే, విపక్షాలకు అస్త్రాలు ఇచ్చేవారు కాదుకదా? మరి అలాంటి సలహాలిచ్చే బృహస్పతులు రేవంత్ టీములో ఎవరున్నారు? అంటే క్యాబినెట్‌లో- బయట ఉన్న కాంగ్రెస్ పెద్దతలలు, రేవంత్‌కు సలహాలు ఇవ్వడం లేదా? లేదా ఆయనే ఎవరినీ అడగడం లేదా? మరి ఏరికోరి నియమించుకున్న తన మిత్ర సలహాదారు ఏం సలహాలిస్తున్నట్లు?.. ఇవీ ఇప్పుడు సహజంగా మెదడున్న ప్రతి ఒక్కరికీ వచ్చే సందేహాలు.

హాస్టళ్లపై బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర ఉందంటూ, మంత్రి సీతక్క ప్రకటన.. విద్యావంతులు, యువకులు, మేధావులు, తటస్థులను ఏమాత్రం మెప్పించదు. ఒకవేళ ప్రవీణ్ అనే నాయకుడు హాస్టళ్లపై కుట్రలు చేస్తుంటే, దాన్ని అడ్డుకోకుండా మీ ప్రభుత్వం ఏం చేస్తోంది? దానిని కనిపెట్టి పాలకులను హెచ్చరించకుండా, మీ నిఘా విభాగం గుడ్డిగుర్రానికి పళ్లుతోముందా? అదే నిజమైతే ఒక్క సాక్ష్యం కూడా ఎందుకు ప్రవేశపెట్టలేకపోయారు?

నిజంగా అంత భారీ కుట్ర జరిగి ఉంటే, ప్రభుత్వంగా-పార్టీగా కాంగ్రెస్ ఇప్పటిదాకా మౌనంగా ఎందుకుంది? అన్న ప్రశ్నలు మెడపై తల ఉన్న ఎవరికయినా రావడం సహజం. పౌరసమాజం అంత సుషుప్తావస్థలో ఉందని భ్రమిస్తే ఎలా? ఇక రేవ ంత్ నుంచి మంత్రుల వరకూ.. గత కేసీఆర్ సర్కారు వైఫల్యాలనే రామకోటిగా జపించడమే వింత. ఆయన పాలన దారుణంగా ఉందనే కదా రేవంత్‌ను చూసి జనం కాంగ్రెస్‌ను గెలిపించింది? ఆయన కుటుంబపాలన చేశారన్న కోపంతోనే కదా మీకు అధికారం అప్పగించింది?

మరి ఈ ఏడాదిలో మీరేం చేశారో, ఏం చేస్తారో చెప్పకుండా.. అధికారంలోకి వచ్చి ఏడాదయినా, ఇంకా కేసీఆర్ నామస్మరణ చేయడమే ఆశ్చర్యం. జనాలకు ఆ వాదన నచ్చదు. మిమ్మల్ని గెలిపించాం కాబట్టి, మీరు ఏం చేసైనా సరే మా బాధలు తీర్చాలన్నదే జనం సైకాలజీ. అందుకు భిన్నంగా.. కేసీఆర్ తప్పులను సరిదిద్దుతున్నాం.. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలకే సరిపోతుంది.. మోదీ సహకరించడం లేదంటే జనం ఒప్పుకోరు. అయినా ఒక ప్రభుత్వం చేసిన అప్పులను, వచ్చే ప్రభుత్వం తీర్చడం సహజం. అంతోటిదానికి మీరెందుకు? ఆ కేసీఆరే ఉంటే పాత పథకాలయినా కొనసాగించేవాళ్లు కదా? అని అనుకోరూ?!

వీటితో కాంగ్రెస్‌కు వచ్చే నష్టమేమీలేదు. వ్యక్తిగతంగా రేవంత్ ఇమేజీకే డ్యామేజీ. ఎందుకంటే రేవంత్‌ను చూసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారే తప్ప, కాంగ్రెస్‌ను చూసి జనం ఓటేయలేదన్నది నిష్ఠుర నిజం. కాబట్టి ఈ ఏడాదిలో లాభనష్టాలన్నీ రేవంత్ ఖాతాలోకే వెళ్లడం సహజం.

వ్యూహరచనలో దిట్టగా పేరున్న కాంగ్రెస్.. ఎందుకో గత ఏడాది నుంచి సరైన వ్యూహం లేక, చతికిలపడుతున్న వైచిత్రి. అందుకే బీఆర్‌ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా పన్నిన ఒక్క వ్యూహం కూడా ఫలించలేదు. ఫోన్ ట్యాపింగ్, సినిమా నటుల డ్రగ్స్, ఫార్ములా ఈ- కార్ రేస్ వంటి కుంభకోణాలన్నీ లీకులకే పరిమితయ్యాయి తప్ప, ఇప్పటిదాకా ఫలితం తేలలేదు.

తాజాగాకేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు జరిగిందంటున్న ఫార్ములా ఈ కార్ రేస్ కుంభకోణంలో, కాంగ్రెస్ వ్యూహలేమి బయటపడింది. దానికి సంబంధించి తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పుడు.. వాటిని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చకు పెట్టి, బీఆర్‌ఎస్‌ను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెట్టే మహదవకాశాన్ని.. రేవంత్ వంటి గొప్ప మేధావి-వ్యూహకర్త ఎందుకు జారవిడుచుకున్నారో అర్ధం కాని ప్రశ్న.

అవుటర్ రింగ్‌రోడ్‌పై విచారణ జరపాలన్న హరీష్, కేటీఆర్ డిమాండ్ మేరకే, తాము సిట్ వేస్తున్నామని చెప్పిన రేవంత్..మరి ఫార్ములా ఈ రేస్‌కారు అంశంపై సభలో చర్చించాలన్న అదే ఇద్దరి డిమాండ్‌ను మాత్రం, అంగీకరించకపోవడమే వింత. అటు హాస్టళ్లపై బీఆర్‌ఎస్ నేత ప్రవీణ్ కుట్ర ఉందని స్వయంగా మంత్రి ఆరోపించారు. వాటికి ఆధారాలను సభలో పెట్టి ఉంటే బీఆర్‌ఎస్ జనం ముందు ముద్దాయిగా నిలిచేది కదా? నిజానికి బీఆర్‌ఎస్ అవినీతిని నగ్నంగా ఆవిష్కరించి, ఆ పార్టీని రాజకీయంగా అప్రతిష్టపాలుచేసేందుకు వచ్చిన బ్రహ్మాండమైన అవకాశం అది. వాటిని బయటపెట్టి.. తమ సర్కారు దానిపై ఏసీబీతో విచారణ జరిపిస్తుందని, రేవంత్ సభలోనే ప్రకటించి ఉంటే బీఆర్‌ఎస్ అడ్డంగా ఇరుక్కునేది. కాంగ్రెస్ ప్రతిష్ఠ పెరిగేది.

కానీ ఇప్పుడు ఫార్ములా ఈ-రేస్‌పై సభలో చర్చించాలని అదే బీఆర్‌ఎస్ రివర్సులో గళమెత్తడమే ఆశ్చర్యం. దీన్నిబట్టి పాలకుల దగ్గర దానికి సంబంధించి ఆధారాలు లేవని, ఇదంతా కేవలం కేటీఆర్‌ను జైలుకు పంపించే వ్యూహమేనని మెడపై తల ఉన్న ఎవరికయినా అర్థమవుతుంది.

ఈ ఏడాదిలో జరిగిన శాసనసభ సమావేశాలు పరిశీలిస్తే.. అధికారపక్షంపై విపక్షాలు పైచేయి సాధించినట్లు కనిపిస్తోంది. నిజానికి అధికారపక్షమే, విపక్షాలపై అధిపత్యం ప్రదర్శించాలి. అదానీ వ్యవహారం రచ్చయిన సందర్భంలో.. ఆయన స్కిల్ యూనివర్శిటీకి ఇచ్చిన వందకోట్ల రూపాయల అంశంపై బీఆర్‌ఎస్ గత్తర చేసింది. ఫలితంగా ఆ డబ్బులు మాకొద్దని సర్కారు లేఖ రాయాల్సి వచ్చింది.

దాన్ని ఆయుధంగా అందుకుని.. వందకోట్లు సరే.. మరి అదానీతో కుదుర్చుకున్న ఆ 12,400 కోట్ల ఒప్పందాలు, సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు ఎందుకు రద్దు చేయటం లేదన్న బీఆర్‌ఎస్ మెలికతో, దానికి జవాబు చెప్పలేక కాంగ్రెస్ అష్టవంకర్లు పోతోంది. బీఆర్‌ఎస్ నేతలు హాస్టళ్లలో సౌకర్యాలపై విరుచుకుపడి, గురుకుల పాఠశాలలను సందర్శించి రేవంత్ సర్కారు వైఫల్యాలను తూర్పారపట్టిన తర్వాత గానీ, సీఎం-మంత్రులు మేల్కొనలేదంటే.. కాంగ్రెస్-బీఆర్‌ఎస్ పనితీరు, రాజకీయ వ్యూహరచన ఎలా ఉందో అర్థమవుతుంది.

సభలో సీఎం రేవంత్‌రెడ్డి తప్ప, పాలనా-రాజకీయపరమైన అంశాల్లో విపక్షాలకు, ధీటైన సమాధానం ఇచ్చేవారే కరవయ్యారు. శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒక్కరే దన్నుగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. అప్పుడప్పుడు భట్టి, పొన్నం, కోమటిరెడ్డి గొంతులు వినిపిస్తున్నాయంతే! అసెంబ్లీ సమావేశాలు సాధారణంగా సామాన్యులకు పెద్దగా పట్టవు. కానీ విద్యాధికులు,మేధావులు, తటస్థులు, ఉద్యోగ వర్గాలు నిశితంగా పరిశీలిస్తుంటాయి. ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా వీరే ముఖ్యం. అంటే పాలకుల కొంప ముంచాలన్నా, కొత్తవారిని కనికరించాలన్నా ఈ వర్గాలే ముఖ్యమన్నమాట. ఇప్పుడు సీనియర్, సమర్ధుడిగా పేరున్న మహేష్ కుమా గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత, రేవంత్‌పై పార్టీకి సంబంధించిన భారం తగ్గినట్లే. అంటే అటు పార్టీ-ఇటు ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డే రాజు-భటుడు పాత్ర పోషిస్తున్నట్లు స్పష్టమవుతోంది. సరైన వ్యూహబృందం, అనుభవజ్ఞులు ఆయన పక్కన లేకపోవడమే దానికి కారణమన్నది కాంగేయుల ఉవాచ.

ఇక ఏడాదిలో రేవంత్ సర్కారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సాహసోపేత నిర్ణయాలు అమలు చేస్తున్నప్పటికీ.. ఆటో డ్రైవర్లు సర్కారు దూరమైన పరిస్థితి. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పూర్తి స్థాయిలో అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదు. గతంలో కాంగ్రెస్, టీడీపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు షరతులతో పథకాలు అమలుచేయలేదు. కేసీఆర్ జమానాలో ఒక్కో ఇంటికి ఇన్ని లీటర్ల మంచినీరు ఫ్రీ అని ప్రకటించారు. అందులో ఎలాంటి షరతులు లేకుండానే చెప్పినమాట ప్రకారం ఉచిత మంచినీరు ఇచ్చారు.

కానీ ఇప్పుడు ఉచితవిద్యుత్‌కు, రేషన్‌కార్డును ప్రాతిపదికగా పెట్టారు. కరెంట్ బిల్లు పెండింగ్‌లో లేకపోతేనే ఉచితవిద్యుత్ ఇస్తామన్న షరతులతో.. లక్షలమంది పేదలు ఉచిత విద్యుత్ పథకానికి దూరమవుతున్న పరిస్థితి. హైదరాబాద్, వరంగల్ వంటి పెద్ద నగరాల్లో ఈ షరతులు లక్ష లమంది పేదలను ఈ పథకానికి దూరం చేస్తోంది.

రేవంత్ తన సొంత నియోజకవర్గంలోనే పట్టుకోల్పోతున్నారని చెప్పేందుకు, చాలా ఘటనలు కళ్లెదుటె కనిపిస్తున్నాయి.ప్రధానంగా లగచర్లలో కలెక్టర్‌ను అడ్డుకున్న గిరిజన రైతులను జైలుకు పంపించడం.. తన సొంత గ్రామంలో సొంత పార్టీకి చెందిన సర్పంచ్ సాయిరెడ్డి, తన చావుకు రేవంత్ సోదరులే కారణమంటూ సూసైడ్ నోట్ రాయడం వ్యక్తిగతంగా రేవంత్ ఇమేజీకి డ్యామేజీనే.

కాంగ్రెస్‌లో రెండుసార్లు సర్పంచిగా చేసిన మృతుడి ఇంటికి వెళ్లేందుకు వీల్లేకుండా, గోడ కట్టిన వైనమే ఆయన ఆత్మహత్యకు దారితీసిన వైనం.. స్థానిక ఎమ్మెల్యేగా రేవంత్‌కు అప్రతిష్ఠనే.

సహజంగా ముఖ్యమంత్రుల కుమారులపైనో, కుమార్తెలపైనో, అల్లుళ్లపైనో అవినీతి ఆరోపణలు రావడం మాత్రమే చూశాం. కానీ ఇప్పుడు రేవంత్ సీఎం అయిన తర్వాత తొలిసారిగా, ఆయన సోదరులపై అవినీతి ఆరోపణలు రావడ ం చూస్తున్నాం. రేవంత్ సోదరులు రాజ్యాంగేతరశక్తిలా మారారంటూ.. బీఆర్‌ఎస్-బీజేపీ చేస్తున్న ఆరోపణలకు, క్యాబినెట్‌లోని సీనియర్లెవరూ ఎదురుదాడి చేయకపోవడం చూస్తే.. సీనియర్లు 'ఎక్కడికక్కడే వెంకటలక్ష్మి' అన్న చందాన వ్యవహరిస్తున్నారని కనిపిస్తూనే ఉంది.

రైతురుణ మాఫీ 25 లక్షలకు మించి అయిన దాఖలాలు లేవు. ప్రాథమిక సహకార సొసైటీలకు ఆశతో వెళుతున్న రైతులు.. రుణాలు మాఫీ కాకపోవడంతో, నిరాశతో కాళ్లు ఈడ్చుకుంటూ బయటకు వస్తున్న వైనం, సర్కారుపై రైతుల అసంతృప్తిని మరింత పెంచేదే. రైతుకు బేడీలు వేసి తీసుకువెళ్లిన వైనం దానికి అదనం. రుణమాఫీ కాక ఆత్మహత్యలు చేసుంటున్న రైతుల విషాదం సర్కారుకు శాపమే.

మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలిస్తామన్న హామీపై, ఎవరి నుంచీ స్పష్టత లేదు. 39,568 మంది అంగన్వాడీ టీచర్లకు 14రోజులయినా జీతాలివ్వని దుస్థితి. ఎస్సీ గురుకుల పాఠశాలల్లో అక్టోబర్, నవంబర్ మెస్‌బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నా, డబ్బులు లేక వాటిని విడుదల చేయలేని నిస్సహాయత. ఆరు నెలల నుంచి అదే గురుకుల పాఠశాలల్లో కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. కేవలం 9 లక్షల 50 వేల రూపాయల పెండింగ్ బిల్లులు కూడా చెల్లించలేని భయంకర ఆర్థిక సంక్షోభం నుంచి, తెలంగాణను గట్టెంచకడం రేవంత్‌కు కత్తిమీదసామే.

ఎన్నికల హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నందున, వచ్చే నాలుగేళ్లు ఆయనకు ముళ్లబాటనే. అయినా తమ ప్రభుత్వం ఇన్నేసి విజయాలు సాధించిందంటూ, కోట్ల రూపాయల ప్రకటనలు ఇవ్వడమే ఆశ్చర్యం. అన్నట్లు.. ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియాకూ బిల్లుల చెల్లింపులు లేవు. కేసీఆర్ కూడా ఇదేవిధంగా గతంలో పత్రికల్లో యాడ్స్ ఇచ్చి డబ్బాలు కొట్టుకున్నారు. అప్పుడు ప్రజాధ నం వృధా చేస్తున్నారంటూ పీసీసీ అధ్యక్షుడి పాత్రలో గర్జించిన ఇదే రేవంత్.. ఇప్పుడు సీఎం పాత్రలో కేసీఆర్ బాటలోనే నడవడమే వింత.

రేవంత్‌కు జిల్లాల్లో ఎమ్మెల్యేలపై పట్టులేదన్న ప్రచారం బహిరంగంగానే జరుగుతుండటం ఆందోళకరం. ప్రధానంగా ఆయన నిఘా విభాగాన్ని అతిగా నమ్ముతున్నారన్న ఆగ్రహం సీనియర్ మంతుల్లో లేకపోలేదు. డీఎస్పీ, ఏసీపీ, సీఐల పోస్టింగులలో తమ మాట వినడం లేదని, ఇంటలిజన్స్ అధికారులే వారి పోస్టింగులు నిర్ణయిస్తున్నారన్న అసంతృప్తి మంత్రుల్లోనే కాదు. ఎంపీల్లోనూ కనిపిస్తోంది.

గత కేసీఆర్ సర్కారులో కీలకపాత్ర పోషించిన డీఎస్పీ, సీఐలకే మళ్లీ మంచి పోస్టింగులు ఇస్తున్నారంటే.. పోలీసు శాఖలో ఎస్ఐబీ మాజీ బాస్ ప్రభాకర్‌రావు ప్రభావం ఏ స్థాయిలో కొనసాగుతోందో అర్థమవుతోందని, స్వయంగా ఎంపీలే అసంతృప్తి వ్యక్తం చేస్తుండటం విశేషం.

ఇక రాజేందర్‌నగర్‌కు చెందిన ఓ కార్పొరేషన్ ప్రముఖుడు, హైదరాబాద్ జిల్లాకు చెందిన పార్టీ ప్రముఖుడొకరు అన్ని విషయాల్లో చక్రం తిప్పుతుండటాన్ని పలువురు సీనియర్ మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. వారిద్దరికీ స్థానికంగా ఎలాంటి పట్టులేకపోయినా, కేవలం రేవంత్ మిత్రులన్న కారణంతోనే ప్రభుత్వంలో లాబీయింగ్ చేస్తున్నారన్నది వారి ఆగ్రహానికి అసలు కారణం.

ప్రధానంగా.. రేవంత్ ఎవరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని, పార్టీ నాయకులు ఆయనను కలవడమే గగనమవుతోందన్న అసంతృప్తి సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ఆయన గతంలో జడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా ఉన్నప్పుడు సన్నిహితంగా మెలిగిన నాయకులు, మిత్రులు, జర్నలిస్టులకు సైతం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమే ఆశ్చర్యం. కీలకమైన అంశాలను సలహాదారు వేం నరేందం రెడ్డికి అప్పగించినందున, సీఎం ఎవరినీ కలవడం లేదంటున్నారు. దానితో సీనియర్లు వేం నరేందర్‌రెడ్డిని కలిసేందుకు పెద్దగా ఇష్టపడటం లేదు. ఎప్పటినుంచో పార్టీలో ఉన్న తాము, ఒక జూనియర్‌ను కలవడం ఏమిటన్న అహమే దానికి కారణంగా కనిపిస్తోంది. గతంలో కేసీఆర్ ఫాంహౌస్ నుంచి పాలిస్తే, ఇప్పుడు తమ సీఎం ఇంటి నుంచి పరిపాలిస్తున్నారని సొంత పార్టీ సీనియర్లే వ్యాఖ్యానిస్తున్న వైచిత్రి.

ఇక ఎన్నికల ముందువరకూ సీఎం రేసులో ఉండి, సోనియాతో సన్నిహిత సంబంధాలున్న ఓ సీనియర్ మంత్రి అయితే.. రేవంత్ పనితీరు, ఆయన చుట్టూ జరుగుతున్న వ్యవహారాలపై.. నిత్యం మెయిల్స్ పంపిస్తున్నారన్న ప్రచారం లేకపోలేదు. లక్మీభాస్కర్ తరహాలో.. పార్టీకి పంపిస్తున్నది కొంతయితే, అందుతున్నది మరికొంత అన్న వివరాలు ఆ ఫిర్యాదులో పేర్కొంటున్నారన్న ప్రచారం పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. తన మెయిల్స్‌ను ట్యాప్ చేస్తారన్న అనుమానంతో, ఆయన ఇటీవలే తన ఐపి అడ్రసును కూడా మార్చుకున్నట్లు తెలుస్తోంది.

జిల్లాల్లో పార్టీ ఎమ్మెల్యేలపై వస్తున్న అవినీతి ఆరోపణలపై, చ ర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితిలో సీఎం ఉన్నారన్న చర్చ జరుగుతోంది. ప్రధానంగా ఇసుక, మైనింగ్‌లో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నా, ఎవరినీ నియంత్రించలేని నిస్సహాయ స్థితి. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన అధికారపార్టీ ఎమ్మెల్యేలపైనే ఇలాంటి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రధానంగా సోషల్‌మీడియాలో కాంగ్రెస్ కంటే, బీఆర్‌ఎస్ జనంలోకి వేగంగా దూసుకుపోవడం పార్టీని ఆందోళన కలిగించే అంశమే. విపక్షంలో ఉన్నప్పుడు బీఆర్‌ఎస్‌పై విరుచుకుపడిన కాంగ్రెస్ సోషల్‌మీడియా సైనికులు, అధికారంలోకి వచ్చిన తర్వాత చడీచప్పుడు లేకుండా ఉండటంతో, గులాబీ సైనికులు విరుచుకుపడుతున్న పరిస్థితి. చివరకు రేవంత్ సైతం సోషల్‌మీడియాలో కాంగ్రెస్ వెనుకబడిందని వ్యాఖ్యానించడాన్ని విస్మరించకూడదు.

బీఆర్‌ఎస్ సోషల్‌మీడియా విదేశాల నుంచి కూడా యాక్టివ్‌గా పనిచేయడం గమనార్హం.

ఇక కాంగ్రెస్ వైపు జర్నలిస్టులను ఆకర్షించే సమర్థులు కూడా ఆయన దగ్గర లేకపోవడం, ఒక మైనస్ పాయింటే అంటున్నారు. సీనియర్ జర్నలిస్టులను తరచూ సీఎంతో భేటీ వేయించి, సానుకూల వాతావరణం సృష్టించే వ్యూహకర్తలు లేరని చెబుతున్నారు.

గతంలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు, ఆయన ఓఎస్డీ రవిచంద్ అలాంటి బాధ్యతలే నిర్వహించేవారని గుర్తుచేస్తున్నారు. కేసీఆర్ సర్కారులో పీఆర్వోలుగా ఉన్నవారిని తీసుకోవద్దని రేవంత్ స్పష్టమైన ఆదేశాలిచ్చినా, సీనియర్లు దానిని ఖాతరు చేయకుండా, గత సర్కారులో పనిచేసిన పీఆర్వోలనే నియమించుకున్నారంటే.. సీనియర్లతో రేవంత్ సంబంధాలు ఏ స్థాయిలో ఉన్నాయన్నది సుస్పష్టం. ఇలాంటి ఘటనలతో.. తన రెక్కల కష్టంతో పార్టీని గద్దెనెక్కించిన రేవంత్ వ్యక్తిగత ప్రతిష్ఠ..తరిగిపోతోందన్న ఆందోళన ఆయన అభిమానులలో వ్యక్తమవుతోంది.

11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 25, డిసెంబర్ 2024



## 27న థియేటర్లలో "బ్లడ్"

హారర్, సస్పెన్స్, కామెడీ కథా చిత్రాలకు ప్రేక్షకులు పట్టం కడుతున్నారు. ఆ కోవలో విభిన్నంగా తెరక్కెక్కించిన చిత్రం "బ్లడ్". గతంలో "డేంజర్ లవ్ స్టోరీ" తో పాటు పలు చిత్రాలను నిర్మించిన అవధూత గోపాల్ దర్శక, నిర్మాతగా తీసిన చిత్రమిది. శ్రీ లక్ష్మీ కనకవర్షిణి క్రియేషన్స్ పతాకంపై గౌరవ్ హీరోగా, గోపాలరావు, నందినీ కపూర్, జబర్దస్త్ వినోదిని, రాకింగ్ రాకేష్, ప్రధాన పాత్రలలో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ప్రెస్ మీట్ మంగళవారం హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్ లో జరిగింది. దీనికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, "జబర్దస్త్ " అప్పారావులతో పాటు నటుడు విజయభాస్కర్ చిత్రంప్రోమోలను ఒక్కోరు ఒక్కోటి ఆవిష్కరించగా, "జబర్దస్త్" వినోదిని, "జబర్దస్త్" చిట్టిబాబు, నటులు కొల్హాపూర్ రామచంద్ర గౌడ్, ఆనందభారతి, కొల్హాపూర్ రామకృష్ణ ఐటమ్ సాంగ్‌ను ఆవిష్కరించారు.

అతిథి రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, "అవదూత గోపాల్ కు సినిమా అంటే ప్రాణం. అందుకే ఆయన మంచి స్క్రిప్ట్ కుదిరినప్పుడల్లా సినిమాలు తీస్తూనే ఉన్నారు. ప్రోమోస్ తో పాటు ఐటమ్ సాంగ్ కూడా సినిమాను బాగా తీశారనేందుకు ఒక సూచికగా నిలిచాయి" అని అన్నారు.



## 'డాకు మహారాజ్' సెకండ్ సింగిల్ చిన్ని

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి మరో వైవిధ్యభరితమైన చిత్రం 'డాకు మహారాజ్'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు.

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. బాలకృష్ణ మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపిస్తున్న 'డాకు మహారాజ్'పై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టైటిల్ టీజర్ విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి, ఇటీవల విడు దలైన మొదటి గీతం 'ది రేజ్ ఆఫ్ డాకు'కి అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతం చిన్ని విడుదలైంది. బాలకృష్ణ, తమన్ కలయిక అంటే పాటలపై సంగీత ప్రియుల్లో అంచనాలు ఉండటం సహజం.

ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా 'డాకు మహారాజ్'కి తమన్ అద్భుతమైన సంగీతం అందించారని మొదటి గీతంతోనే అర్థమైంది.



## 'బరోజ్ 3డీ' చాలా ప్రేమతో చేసిన సినిమా

### - సూపర్ స్టార్ మోహన్ లాల్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వంచర్ 'బరోజ్ 3డీ'. ఈ ఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ ని నిర్వహించారు.

హీరో, డైరెక్టర్ మోహన్ లాల్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గత నాలుగు దశాబ్దాలుగా అద్భుతమైన చిత్ర పరిశ్రమలో భాగం కావడం ఓ గౌరవంగా భావిస్తున్నాను. ఎన్నో కథలు, పాత్రలతో మీకు చేరువయ్యాను. మీ ప్రేమ ఆదరణకు కృతజ్ఞతలు. బరోజ్ చిత్రానికి దర్శకత్వం వహించానని మీ అందరికీ చెప్పడం చాలా ఆనందంగా వుంది. ఇది త్రీడీ ఫిల్మ్. నేటివ్ త్రీడీలో తీసిన సినిమా. గత 40 ఏళ్ళుగా ఈ ఫార్మెట్ లో సినిమాని ఎవరూ ప్రయత్నించలేదు. ఇది చిల్డ్రన్ ఫ్రెండ్లీ ఫిల్మ్. పిల్లలు, పెద్దలు అందరూ చూడాల్సిన సినిమా. చాలా ప్రేమతో తీశాం. మనలోని బాల్యాన్ని సెలబ్రేట్ చేసుకునే సినిమా. స్టోరీ టెల్లింగ్ చాలా కొత్తగా వుంటుంది. సంతోష్ శివన్ లాంటి ఇండియన్ బెస్ట్ కెమరామెన్ ఈ సినిమాకి పని చేశారు. ఫస్ట్ త్రీడీ ఫిల్మ్ కి పని చేసిన నా ఫ్రెండ్ రాజీవ్ కుమార్ ఇందులో పార్ట్ అయ్యారు.

బాల మేధావి లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి పాటలు సమకూర్చారు. తనలో అమాయకత్వం స్వచ్ఛమైన పాటలని అందించాయి. ఈ సినిమా బీజీఎం చాలా ప్రత్యేకంగా వుంటుంది. మైత్రీ మూవీ మేకర్స్ తో అసోసియేట్ అవ్వడం చాలా ఆనందంగా వుంది. వారి ప్రొడక్షన్ జనతా గ్యారేజ్ సినిమా చేశాను. బరోజ్ కంటెంట్ వారికి చాలా నచ్చింది. గ్రేట్ విజన్ తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ప్రపంచం అంతా చూడదగ్గ సినిమా ఇది. అందరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

## "డ్రింకర్ సాయి"లో కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు మంచి మెసేజ్ కూడా ఉంటుంది - యంగ్ హీరో ధర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "డ్రింకర్ సాయి" సినిమా హైలైట్స్ హీరో ధర్మ తెలిపారు. మాది గుంటూరులోని హనుమాన్ జంక్షన్. చిన్నప్పటి నుంచి యాక్టింగ్, డ్యాన్స్ అంటే ఆసక్తి ఉండేది. చిరంజీవి గారి పాటలకు డ్యాన్స్‌లు చేసేవాడిని. స్కూల్ లో ఉన్నప్పుడు నాటకాల్లో నటించాను. అలా క్రమంగా సినిమాల మీద ఇష్టం పెరిగింది. మా తాతగారు ఎగ్జిబిటర్. హనుమాన్ జంక్షన్ లో థియేటర్ ఉండేది. మా నాన్న కాకాణి బాబు సుహాసిని, శోభన్ బాబు జంటగా పుణ్యదంపతులు సినిమాకు వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్ గా చేశారు. నాకు తెలిసిన అంకుల్ ఒకరు మీ నాన్న ప్రొడ్యూసర్ కదా నీతోనే సినిమా చేయమను అన్నారు. కానీ నాన్నకు నేను ఇండస్ట్రీలోకి వెళ్లడం ఇష్టం లేదు. మాకు కొన్ని థియేటర్స్ ఉన్నాయి. కొన్ని రోజులు ఆ థియేటర్స్‌లో వర్క్ చేశా. రోజూ సినిమాలు చూస్తుండేవాడిని. నన్ను నేను తెరపై ఎప్పుడు చూసుకుందామా అని అనిపించేది. ఇంజినీరింగ్ చదివాక నేను సొంతంగా బిజినెస్ స్టార్ట్ చేశా. లాభాలు చూశాను. ఆ తర్వాత సత్యానంద్ గారి ఇనిస్టిట్యూట్ లో చేరి యాక్టింగ్ లో శిక్షణ తీసుకున్నాను. నా అభిమాన నటుడు ప్రభాస్. ఆయన నటన చూస్తే ఎంతో నాచురల్ గా ఉంటుంది. డ్యాన్సుల్లో చిరంజీవి గారి గ్రేస్ మరే హీరోకు రాదనేది నా అభిప్రాయం. నేను సింధూరం అనే సినిమాలో నటించాను. నేను ఒప్పుకున్న ఫస్ట్ మూవీ డ్రింకర్




సాయినే. అయితే ఫస్ట్ రిలీజ్ అయ్యింది సింధూరం. ఇది నా రెండో మూవీ అయ్యింది. ఈ కథ విన్నప్పుడు ఎగ్జైట్ అయ్యాను. వాస్తవంగా ఒక వ్యక్తి జీవితంలో జరిగిన కథ ఇది. నేను వెళ్లి ఆ వ్యక్తిని కలిశాను. అతని లైఫ్ లో జరిగిన విషయాలన్నీ తెలుసుకున్నాను. అయితే మా మూవీలో వాస్తవ ఘటనలకు కొంత ఫిక్షన్ కలిపి రూపొందించాం.



## శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ చాలా పాజిటివ్‌గా వుంది : డైరెక్టర్ కళ్యాణ్ కృష్ణ

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. అనన్య నాగళ్ల, రవితేజ మహాదాస్యం, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ బాబీ కొల్లి, కళ్యాణ్ కృష్ణ ముఖ్య అతిధులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబి కొల్లి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నేను ఈవెంట్‌కి రావడం కారణం రైటర్ మోహన్. నేను, మోహన్ కలిసి ఒక డైరెక్టర్ దగ్గర రైటర్స్ గా పని చేసాం. ఈ సినిమాతో తను దూసుకుపోతాడనే నమ్మకం ఉంది. మోహన్ చాలా మంచి ఎంటర్టైన్మెంట్ రాయగలడు. ఈ సినిమాని ఫన్ తో పాటు సస్పెన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో డిజైన్ చేయడం చాలా మంచి ఐడియా. తను సస్పెన్స్‌ని చాలా అద్భుతంగా తీసాడని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది.

అనన్యగారికి చాలా సక్సెస్‌లు వస్తాయని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.





## "దిల్ రూబా" షూటింగ్ కంప్లీట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఫిబ్రవరిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా "దిల్ రూబా" సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అరుదైన బ్యూటిఫుల్ లొకేషన్స్ లో సినిమాను హై క్వాలిటీతో రూపొందించారు. త్వరలోనే ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ వెల్లడించారు. ఇటీవల అనౌన్స్ చేసిన "దిల్ రూబా" సినిమా టైటిల్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.

## 'కేడీ ది డెవిల్' నుంచి పాట

కన్నడ ఇండస్ట్రీలో భారీ చిత్రాలను నిర్మిస్తున్న కేవీఎన్ ప్రొడక్షన్స్ నుంచి యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా 'కేడీ ది డెవిల్' అనే చిత్రం రానుంది. విజనరీ డైరెక్టర్ ప్రేమ్ దర్శకత్వంలో ఈ మూవీని భారీ ఎత్తు తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి కన్నడ నేల ఆచార సంస్కృతులు, భారతీయ జానపద గేయాల్లోని అందాన్ని చూపించేలా 'శివ శివ' అనే



పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను హిందీలో అజయ్ దేవగణ్, తమిళంలో లోకేష్ కనకరాజ్, తెలుగులో హరీష్ శంకర్ రిలీజ్ చేస్తూ చిత్రయూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. అర్జున్ జన్యా బాణీ, విలియం డేవిడ్ కొరియోగ్రఫీ పాటలోని డెప్త్ ఇండియన్ ఫోక్ మ్యూజిక్ గొప్పదనాన్ని చాటి చెబుతున్నాయి. కన్నడలో ఈ పాటను ప్రేమ్, కైలాష్ కేర్ ఆలపించారు. తెలుగు, తమిళంలో విజయ్ ప్రకాష్.. మలయాళంలో ప్రణవం శశి పాడారు. ఇక హిందీలో కైలాష్ కేర్, సలీమా మాస్టర్ కలిసి ఆలపించారు. కన్నడలో ఈ పాటను మంజు నాథ్ బి.ఎస్, తమిళంలో మదన్ కార్కి, తెలుగులో చంద్రబోస్ హిందీలో రక్విబ్ ఆలం, మలయాళంలో మన్ కోంబు గోపాలకృష్ణన్ రాశారు. ఆనంద్ ఆడియో లేబుల్ మీద ఈ పాటను మార్కెట్‌లోకి విడుదల చేశారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144